


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 290, పేజీలు - 08

గురువారం, ఫిబ్రవరి 1, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## హైదరాబాద్ ట్రాఫిక్‌పై స్పెషల్ ఫోకస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచిస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమీషనర్లు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. నెలకోసారి సమావేశమై ట్రాఫిక్ ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సూచించారు.

**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ**

హైదరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళికను



రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. కన్సల్టెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలని చెప్పారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలని రేవంత్ కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే

6లో ▶



## దేశాభివృద్ధికి ఆ నాలుగు అంశాలే కీలకం

### - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో సార్వత్రిక ఎన్నికలు సమీపించాయి. ఇంకో నెల రోజుల్లో షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. మార్చి రెండో వారం నాటికి దీన్ని విడుదల చేయడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటోంది. ఏప్రిల్/మేలల్లో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల ప్రారంభ సూచికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చిన తరువాత ఆమె ఇందులో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. దీనితో సంప్రదాయబద్ధమైన సెంగోల్‌తో ఆమెకు స్వాగతం పలికారు.అనంతరం ద్రౌపది ముర్ము ప్రసంగించారు. అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేశారు. ఈ పదేళ్ల కాలంలో సాధించిన విజయాల గురించీ వివరించారు. 10 సంవత్సరాల కాలంలో మొదటిసారిగా వేలాది గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించామని, రోడ్ కనెక్టివిటీని ఇచ్చామని ద్రౌపది

6లో ▶

## రైతుబంధు కూడా వదలని మాజీ సీఎస్ సోమేష్ కుమార్

**- మాజీ సీఎస్ సోమేష్ కుమార్ ల్యాండ్ స్కాం**

**- సాగు చేయకుండానే రూ.లక్షల్లో రైతుబంధు - వెలుగులోకి కొత్త విషయాలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ సీఎస్ సోమేష్ కుమార్ ఆస్తుల అంశంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సోమేష్ భూముల కొనుగోలు వ్యవహారంలో ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామలో కొనుగోలు చేసిన భూమిపై లక్షల్లో రైతుబంధు తీసుకున్నట్లు తెలిసింది. భూములు కొనుగోలు చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు 14,05,550 రైతుబంధు తీసుకున్నట్లు వెల్లడైంది. రైతులు సాగు చేసేందుకు గాను పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతుబంధు ఇస్తుండగా.. సోమేష్ కుమార్ ఆ భూమిని సాగు చేయకపోయినా రైతుబంధు తీసుకున్నారు.రెండు పంటలకు కలిపి సంవత్సరానికి రూ.2,52,750 చొప్పున రైతుబంధు తీసుకున్నట్లు ఆధారాలు లభించాయి. ఆయన కొనుగోలు చేసిన25 ఎకరాల 19 గుంటలు భూమి మొత్తం రాళ్లు, గుట్టలు మాత్రమే ఉన్నట్లు తెలిసింది. సాగుకు అనువుగా లేకపోయినా.. రైతుబంధు కింద సాయం పొందినట్లు వెల్లడైంది. ఆయన కొనుగోలు చేసిన భూములతో పాటు ఆ చుట్టుపక్కల సాగుకు అనువు కానీ మొత్తం 150 ఎకరాలకు రైతుబంధు మంజూరైనట్లు తెలిసింది. - రూ.75 కోట్ల విలువైన భూమి రూ. 50 లక్షలకే కొనుగోలు రంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలోని 25 ఎకరాల భూమిని సోమేష్ కుమార్ కొనుగోలు చేశారు. 2018లో నలుగురు దగ్గర నుంచి ఈ భూమిని కొనుగోలు చేసినట్లు తెలిసింది. అక్కడ ఒక్కో ఎకరం రూ. 3 కోట్లు పలుకుతుండగా ఎకరానికి కేవలం రూ.2 లక్షలు మాత్రమే వెచ్చించినట్లు సమాచారం. అంత ఖరీదైన భూమిని



అతి తక్కువ ధరకే కొనుగోలు చేయటం వెనుక ఏదో జరిగి ఉంటుందని పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతోంది. క్విడ్ ప్రోకో జరిగినట్లు ఏసీబీ అనుమానం వ్యక్తం చేస్తోంది.

6లో ▶

## ఏపీ స్కూళ్లలో ఐబీ సిలబస్

### - ఇది చారిత్రక ఒప్పందమన్న సీఎం జగన్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ ఐబీ సిలబస్ ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రభుత్వం చారిత్రక ఒప్పందం చేసుకుంది. ఐబీతో ఏపీ ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు సీఎం జగన్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో ఎలాంటి లాభాపేక్షలేని ఐబీ వచ్చే ఏడాది నుంచి క్రమంగా ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకూ ఈ సిలబస్ ప్రవేశపెట్టేందుకు ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయనుంది. ఏపీ స్కూళ్లలో అంతర్జాతీయ సిలబస్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ఐబీ డైరెక్టర్ జనరల్ ఓలీ పెక్కా చాలా సంతోషంగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందంపై తాము నిబద్ధతతో పనిచేస్తామని, విద్యద్వారా ఉత్తమ ప్రపంచాన్ని, శాంతియుత ప్రపంచాన్ని నిర్మించాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఇంత పెద్దస్థాయిలో తమ సంస్థ భాగస్వామ్యం కావడం అన్నది కూడా ఇదే



ప్రథమం అన్నారు. రాబోయే తరాలకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఇతర దేశాలకు, ప్రాంతాలకు ఈ ఒప్పందం ఒక స్ఫూర్తి కావాలన్నారు. తొలుత ప్లే బేస్డు లెర్నింగ్ విధానంతో పిల్లల్లో ఆసక్తిని కలిగించేందుకు ఆర్ట్స్, సైన్స్, మ్యాథ్స్ తో పాటు మాతృ భాషల్లోనే కాకుండా పిల్లలు విదేశీ భాషలను నేర్చుకోవడంపైనా దృష్టిసారిస్తామని ఆయన తెలిపారు. దీనివల్ల కొత్త సామర్థ్యాలు వీరికి అలవడతాయన్నారు.

అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ ఐబీని ప్రభుత్వ విద్యారంగంలో భాగస్వామ్యం చేయడం తమకు గొప్ప సంతృప్తి ఇస్తోందన్నారు. ఐబీతో భాగస్వామ్యం అత్యంత ముఖ్యమైనదని, ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రభుత్వ స్కూళ్లను

6లో ▶

## ఝార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్ అరెస్ట్



**రాంచీ (ప్రశ్న న్యూస్)** ఝూర?ండ్ ముక్తిమోర్చ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ సీఎం హేమంత్ సొరేన్ ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దాదాపు ఆరు గంటలకు పైగా విచారణ అనంతరం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈడీ కార్యాలయానికి తరలించినట్లు అధికార

6లో ▶

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

**- డీఎస్సీకి గ్రీన్ సిగ్నల్, 6వేలకుపైగా పోస్టుల భర్తీ**

**- వైఎస్సార్ చేయూత నిధుల విడుదలకు ఆమోదం**

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన అమరావతి సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చించారు. అలాగే మంత్రివర్గ సమావేశంలో డీఎస్సీ నిర్వహణ, నోటిఫికేషన్పై చర్చించారు సుమారు 6 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు ఆమోదం తెలిపారు. అటవీశాఖలో 689 పోస్టుల భర్తీకి కేబినెట్



ఆమోదించింది ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్లు సహా వివిధ పోస్టుల భర్తీ చేస్తారు. వైఎస్సార్ చేయూత నాలుగో విడతకు కేబినెట్ ఓకే చెప్పింది. ఫిబ్రవరి నెలలో వైఎస్సార్ చేయూత నిధులు విడుదల చేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 5 వేల కోట్ల మేర నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎస్ఐపీబీ ఆమోదించిన తీర్మానాలకు ఓకే చెప్పారు. మరోవైపు ఇంధన రంగంలో రూ.22 వేల

6లో ▶

## కుళ్లు, కడుపునొప్పి మాకేం లేదు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎల్బీ స్టేడియంలో జరిగిన స్టాఫ్ నర్సుల నియామక పత్రాల అందజేత సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. ఎల్బీ స్టేడియం వేదికగా నర్సింగ్ సిబ్బందికి నియామక పత్రాల అందజేత పేరిట ఆర్భాటం చేశారని విమర్శించారు. తాము ఊహించినట్లు గానే తామే రిక్రూట్మెంట్ చేసినట్లు డబ్బా కొట్టుకున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను వంచిందని రేవంత్ రెడ్డి కల్లి బొల్లి మాటలు చెప్పారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన నర్సింగ్ ఆఫీసర్ల భర్తీ ప్రక్రియను తమ ఘనతగా చెప్పుకునే ప్రయత్నం చేస్తూ తన అబద్ధాల ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన 50 రోజుల్లోనే స్టాఫ్ నర్స్ నోటిఫికేషన్ ఇచ్చి, నియామక పత్రాలు ఇచ్చారా రేవంత్ రెడ్డి చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. "మాకు కుళ్ళు లేదు కడుపులో నొప్పి లేదు. సొమ్మొక్కడిది సోకు ఇంకొకడిది అన్నట్టు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వడంలో రేవంత్ వ్యవహరించిన తీరునే తప్పు బడుతున్నాం. కేసీఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే ఈ నర్సుల నియామక పత్రాలు ఇచ్చిన విషయాన్ని మరచిపోవద్దు. నర్సులుగా ఉద్యోగాలు పొందిన వారికి కూడా వాస్తవాలు తెలుసు. తెల్లారితే గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తారనుకున్న నిరుద్యోగుల ఆశలపై రేవంత్ రెడ్డి నీళ్ళు చల్లారు. అయన ప్రసంగంలో దీని గురించి ఒక్క మాట లేదు.

**గ్రూప్ - 1 నోటిఫికేషన్ ఏది.?**



ఎన్నికల సమయంలో ఫిబ్రవరి 1వ తారీఖున గ్రూపు 1 నోటిఫికేషన్ ఇస్తామని ప్రచారం చేశారు. పత్రికల్లో మొదటి పేజీలో ప్రకటనలు గుప్పించారు. ఇప్పుడు నోరూ మెదపడం లేదు. మేము

6లో ▶

## మసీదులో ఘంటా నాదం

**- హిందువుల పూజలకు గ్రీన్ సిగ్నల్**

**వారణాసి (ప్రశ్న న్యూస్)** చారిత్రాత్మకమైన వారణాశిలో గల జ్ఞాన్‌వాపి మసీదు వ్యవహారం మరో మలుపు తీసుకుంది. వారణాశిలోని ఈ మసీదులో పూజలను నిర్వహించడానికి హిందువులకు అనుమతి లభించింది. ప్రతి ఒక్క హిందువూ ఇకపై ఈ మసీదులో పూజలు చేసుకోవచ్చు. మసీదు ఆవరణలో ఉన్న వ్యాస్ కా ఠికానాలో రోజువారీ పూజాదికాలను నిర్వహించుకోవడానికి అవరమైన అనుతులు హిందువులకు లభించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు



చేసుకోకుండా, సుహృద్భావ వాతావరణంలో పూజలు జరుపుకోవడానికి వారం రోజుల్లోగా జిల్లా అధికార యంత్రాంగం

6లో ▶

## ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీ

**- 15 వేల పోలీస్ ఉద్యోగాలు కూడా భర్తీ**

**- 7094 మందికి ఉద్యోగ నియామకపత్రాలు అందజేత**

**- ఎల్బీ స్టేడియం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూసే ప్రభుత్వం తమదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంతర్ రెడ్డి అన్నారు. 7094 మంది స్టాఫ్ నర్సులకు ఒకేసారి ఉద్యోగ నియామకపత్రాలు అందజేశారు. వీరిలో 6956 మంది అమ్మాయిలు ఉన్నారని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లోని

6లో ▶




## నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు

**- రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన**

- ఇకపై గద్దరన్న పేరుతో నంది అవార్డులు
- పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పురస్కారాలు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో సర్వత్రా హర్షధ్వానాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సినీ పరిశ్రమకు నంది అవార్డుల పేరుతో ఇచ్చే పురస్కారాలను ఇకపై 'గద్దరన్న అవార్డులు' పేరుతో ఇస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. పదేళ్లుగా

6లో ▶

# శిల్పారామంలో ఆకట్టుకున్న చేనేత హస్తకళా ఉత్పత్తులు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్పో గాంధీ బుణాకర్ మేళ లో వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఎంతగానో ఆకటుకానున్నవి. మంగళగిరి పట్టు, కాటన్, చీరలు, బేడీషీట్స్, ఖాదీ బట్టలు , కలంకారీ చీరలు, పోచంపల్లి, బందీని, లక్నో చికెన్ కారి, బనారసీ , ప్రింటెడ్ కాటన్ సారీస్ మొదలైనవి ఎన్నో స్టాల్స్ సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వేలూరి లక్ష్మి గీత వీణ వాయిద్యం అలరించింది. వీరికి అనిల్ కుమార్,మృదంగ సహకారం అందించారు. కుమారి గౌతమి రాణి,శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.గణేశా స్తుతి, ముద్దుగారే యశోద, రామ కోదండ రామ,మూషిక వాహన , చెరియశోదకు, వీణ పుస్తక దారిని, అదిగో అల్లదిగో మొదలైన అంశాలను ప్రణవి, శ్రీవేద, అనీక్షిత, శ్రేయన్షి, నందిని, రిత్విక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఆప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లాలో ఆప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు .స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో బుదవారం డి, ఈ , ఐసిడిఎస్ , డి డబ్ల్యు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఆప్ గ్రేడ్ అంగన్వాడీ లో, పెండింగ్ లో ఉన్న త్రాగునీరు, వాటర్ ట్యాంక్,లు మరుగు దొడ్లు , కుళాయి ల ఏర్పాటు పూర్తి చేయాలి అని అధికారులకు అదేశించారు. నారెగ పథకం లో అసంపూర్తి గా ఉన్న భవనల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లా లో ఉన్న ఆప్ గ్రేడ్ అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన పనులను,పెండింగ్ పనులు ఏ మేరకు జరిగినవో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు రమేష డి డబ్ల్యు అధికారి బ్రహ్మజి,ఇందిరా, ఏఈ ఇఫ్రాన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

**శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి**



మెదక్ ప్రతినిధి ప్రశ్న న్యూస్ కొల్చారం ఆధ్యాత్మిక కేంద్రంగా కొల్చారం వెలసిల్లాలని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకుంటే ఆనందంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని రంగపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. బుదవారం మండల కేంద్రం కొల్చారం లోని శివాలయం, రేణుకా ఎల్లమ్మ, వీరభద్ర ఆలయాలతో పాటు ముదిరాజ్ సంఘం ఆధ్వ ర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ అలయంను పరిశీలించారు. స్వామి హాజరై ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో పయనించాలని సూచించారు. అంత కుముందు ఎల్లమ్మ దేవాలయం, వీరభద్ర, శివాలయం లలో పూజలు చేశారు. సర్పంచ్ ఉమారాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్,వీరభద్ర, శివాలయం, రేణుకా మాతా ఆలయ కమిటీ ప్రతినిధులు సంఘమేశ్వర్ ,ప్రభాకర్ రాజిరెడ్డి, ఆనంద్,రాజు వీరయ్య , శ్రీశైలం,రామకృష్ణ గౌడ్, కిరణ్ గౌడ్, రాజేందర్ గౌడ్, శేఖర్ గౌడ్, ఆశన్న గారి అంజయ్య, చంటయ్య,నాగరాజు, శేఖర్,వై కృష్ణ, యాదగిరి, శివ్వయ్య,శిష్యులు వెంకటరమణ, ఎస్పీ చారి,వీరేషం, భాస్కర్, సంతోష్, సంతు, అశోక్, సిద్దిరాములు, పూజారులు చల్లూరి కృష్ణ శర్మ, మురలీదర్, బక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) 124 డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీ హైటెన్షన్ లైన్ రోడ్డులో గతంలో ఎనభై లక్షల రూపాయల నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్వరూపా, రఘుపతి, పోశెట్టిగౌడ్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె జయప్రదం చేయండి.

**కరపత్రం విడుదల చేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )దేశ వ్యాప్తంగా 16నాడు సమ్మె, బంద్ నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ కార్యాలయం వద్ద కరపత్రం విడుదల సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు నిర్వహిస్తూ దేశని లూటీ చేస్తుందని ఆయన అన్నారు. అనేక కార్మిక సంఘాలు పోరాట ఫలితంగా వచ్చిన కార్మిక చట్టాలు తొలగిస్తూ లేబర్ కొర్డు లు తీసుకొచ్చి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తుందని గుర్తుచేశారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టలకోసం రైతులు ప్రాణాలు అర్పిస్తే అప్పుడు రైతు పోరాటానికి తలొగ్గి కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేశారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధని, అంబానీ కోసమే పనిచేశారు తప్ప దేశ ప్రజల కోసం ఎ ఒకరోజు పనాల జరగలేదని మండిపడ్డారు. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ ఫిబ్రవరి 16నాడు గ్రామీణ బంద్, దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్, సమ్మె లో రైతులు, ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీనివాస్, నర్సింలు, చంద్రయ్య, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి

**- లైన్మెన్ అక్తర్**




ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామంలో ఉన్న ఒక లైన్మెన్ కొన్ని ఏళ్లుగా ఉంటున్నాడు అంతా అతని ఇష్టం ఇష్టమైతే విధులకు హాజరవుతాడు లేకుంటే లేదు ప్రజాప్రతినిధులు అయినటువంటి ఎంపీటీసీ ఫోన్ చేస్తే తీయడం లేదు అని గత సంవత్సరం నుంచి నెత్తి నోరు ముత్తుకున్న పట్టించుకోవడంలేదని ధర్పల్లి సర్వసభ్య సమావేశంలో ఆవేదన వెలిబుచ్చారు. దుబ్బాక ఎంపీటీసీ పెండ గంగాధర్ కు దుబ్బాక ప్రజలు విద్యుత్ అంతరాయంలో సమస్యలతో విలవిల్లాడుతుంటే అక్తర్ కు ఫోన్ చేయగా ఫోన్ తీయడం లేదు. ఆయన పెట్టుకున్నా అసిస్టెంట్ ఫోన్ చేస్తే మాట్లాడుతున్నాడు. నేను ఎంపీటీసీని ప్రజల మనిషిని నా ఫోన్ ఎందుకు ఎత్తడం లేదని నిలదీస్తే అంతా నా ఇష్టం ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అని సమాధానం ఇస్తున్నాడు వేలకు వేలు జీతం తీసుకుని ఇంట్లో హాయిగా ఉంటూ తన బదులు వేరే వ్యక్తిని ప్రవేట్ గా నియమించుకొని పనులు వెల్లధీస్తున్న అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీయగా మీరు రైటింగ్ లో కంప్లైంట్ ఇవ్వండి మేం చర్య తీసుకుంటామని ఎలక్ట్రిసిటీ అధికారి హామీ ఇచ్చారు.

**- అవినీతి అధికారి గురించి ఇంకా కొన్ని మాటలు**

నా ఇష్టం నువ్వు ఎవరు అడగడానికి నాకేమైనా జీతం ఇస్తున్నావా నీకు చేతనైతే నన్ను ఇక్కడి నుంచి తొలగించి చూడు తొలగించడానికి ప్రయత్నం కూడా చేసి చూడు ఎవరికి కంప్లైంట్ చేసుకుంటావో చేసుకో ఇలాంటి మాటలతో దుబ్బాక ప్రజలతో ఒక ఆట ఆడుకుంటున్న ఎలక్ట్రిసిటీ అధికారి ఆగడాలు ఇంకెన్ని రోజులు గడుస్తాయో అంటున్న దుబ్బాక గ్రామ ప్రజలు.

# రాజ్యాంగం ఎన్నికపై అవగాహన

**- ఓటు వయసు రాకముందే ఓటింగ్ లో పాల్గొన్న విద్యార్థులు**

**- అతి చిన్న వయసులో పోటీలో పాలుపంచుకున్న పిల్లలు**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని ధనంబండ తండా ప్రాథమిక పాఠశాలలో పాఠశాల నాయకుడి ఎన్నిక జరిగింది. ఓట్లు అనగానే నోట్లు, లాంఛనాలు, ఆశలు, హామీలు ఉంటాయి కానీ ఇక్కడ అవన్నీ ఏమీ లేవు ఓట్లు అనగానే నవ్వులు ప్రేమలు ఆప్యాయతలు ఉన్నాయి. ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికలలో 3వ తరగతి నుంచి 7 వ తరగతి విద్యార్థులు ఓటు వేసి గుగులోత్ మహేష్, గుగులోత్ విఘ్నేష్ లను స్కూల్ లీడర్ ఉప లీడర్లు గా ఎన్నుకున్నారు. ధనం బండ తండాలో చదువుకుంటున్న మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి పిల్లలకు మన రాజ్యాంగంలో లీడర్ల ను ఎలా ఎన్నుకోవాలో ఎలా ఎన్నుకుంటారో ఎలా ఓటు వేయాలో నేర్పించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారికి ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజారెడ్డి నియామక పత్రాలను అందించారు. ఇలాంటి మంచి ఆలోచన చేసిన పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు ఈ అరుదైన ఈవెంట్ కు ఆలోచన చేసిన వెంకట్ రాజారెడ్డి ని , సహకరించిన పాఠశాల సిబ్బందిని సర్పంచ్ నరేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, శ్రీనివాస్, నాగరాజు , ఎం.గంగాధర్ , టీ గంగాధర్ , స్రవంతి పాల్గొన్నారు. ఒక్క ఓటింగ్ గురించే కాకుండా రిపోర్టర్లు కూడా ఎలా ఉన్నారో అని వివరంగా వివరించినట్టు తెలుస్తోంది

# చాకలి ఐలమ్మ విగ్రహ భూమి పూజ



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి నిలిచిన గ్రామం కమాన్ వద్ద వీరవనిత పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ భూమి పూజ మంగళవారం రజక సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ యొక్క భూమి పూజకు గ్రామ సర్పంచ్ పాశం సత్యవ్వ నరసింహులు ఉప సర్పంచ్ లింగంపల్లి రాజేందర్ ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, గ్రామ పెద్దలు ఈ యొక్క భూమి పూజ కార్యక్రమంలో పలువురు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చాకలి అనే ఓ మహిళ పోరాటాన్ని నేడు చాలామంది మర్చిపోతున్నారని ఆమె పోరాటం ఒక చాకలి జాతికే కాకుండా అన్ని జాతుల వారి కోసం ఆమె పోరాటం ఒక ఆదర్శమని ఆమె పోరాడింది సామాన్య మానవుల కోసం పేదవారి కోసమని అప్పట్లో ఆమె పోరాటమే నేటి మహిళల్లో ఎంతోమంది అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారంటే ఆమె యొక్క స్ఫూర్తిని ఆయన కొనియాడారు ఉపసర్పంచ్ లింగంపల్లి రాజేంద్ర మాట్లాడుతూ ఇందల్వాయి కామాన్ ముందు వీర వనిత విగ్రహం నిర్మించడం రజక జాతి గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. అలాగే గ్రామ ఎంపీటీసీ మాట్లాడుతూ భారతదేశంలో ఎంతోమంది పోరాడితే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని అలాగే మన తెలంగాణ వీరవనిత పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మన తెలంగాణ కోసం చేసిన కృషి పోరాటం ఎన్నటికీ మరువలేదని ఆమెని మన తెలంగాణలో ప్రతి గ్రామాల్లో గ్రామం ముందు ఆమె విగ్రహం నిర్మించుకోవాలని నేడు ప్రతి ఒక్కరు ఎదురు తిరిగి పోరాడుతున్నారు. అంటే అది ఐలమ్మ యొక్క స్ఫూర్తి అని గుర్తుపెట్టుకోవాలని గ్రామ ఎంపీటీసీ సుధాకర్ గుర్తు చేశారు. ఈ యొక్క ఈ కార్యక్రమంలో ఇందల్వాయి రజక సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కుమారి ఆంటీ చాలా ఫేమస్

**హైదరాబాద్** మాదాపూర్ ఐటిసి కోహినూర్ ఫూట్ పాత్ హోటల్స్ ప్రాంతం క్రేజీగా మారింది. కుమారి అంటి హోటల్ పై మిడియాలో ప్రచారం జరగడంతో జన సంచారంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇందుకు కుమారి ఆంటీ కారణమంటూ ట్రాఫిక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ కుమారి అంటీ కి జారీ చేసిన నోటీసులు ఉపసంహరించుకోవాలని పోలీసులకు ఆదేశిస్తూ ట్విట్ చేశారు.దీంతో ఈ ప్రాంతం హడావిడిగా మారింది. రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలు ట్రాఫిక్ పోలీసులు తొలగించడంతో కొంత వివాదం నెలకొంది

# సిఐ, ఎస్సైలపై వేటు

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ గోపాల పురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో సరైన విచారణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా ఇన్ స్పెక్టర్ మురళీధర్ , ఎస్ఐ దీక్షిత్ రెడ్డి లపై నగర పోలీస్ కమిషనర్ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి వేటు వేశారు. రెండు నెలల క్రితం డీ మర్ట్ సెల్లార్ లో జరిగిన హత్య కేసులోనే నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం నేపద్యంలో జరిగిన హత్య ఇది కావడం గమనార్హం

## హైదరాబాదు కిడ్నాప్ కేసులో

# కర్నూలు ఎస్ఐ ప్రమేయం

**- ఎస్ఐ కోసం పోలీసులు గాలింపు - పరారీలో నిందితుడు**

**హైదరాబాద్** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జరిగిన కిడ్నాప్ కేసుల్లో కర్నూలులో పని చేస్తున్న ఎస్ఐ సృజన్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. సృజన్ డీఐజీ కార్యాలయంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. హైదరాబాదులోని ఏజేఏ యాడ్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ అనే సాఫ్ట్వేర్ కంపెనీ ఎండీ సుగుణాకర శెట్టిని బెదిరించి రూ.10 కోట్లు డిమాండ్ చేశాడు. రంజిత్ అనే మాజీ పోలీసు అధికారితో కలిసి సృజన్, మరికొంతమంది ఏజేఏ యాడ్స్ సాఫ్ట్వేర్ కంపె నీకి ఏపీ సీఐడీ పోలీసులను అని చెప్పి తనిఖీ చేయాలని బెదిరించారు. తనిఖీలు ఆపాలంటే ఖర్చు అవుతుందని, బేరాలు మొదలు పెట్టి రూ.10 కోట్లు డిమాండ్ చేశారు. ఈ కేసులో మొత్తం 10 మంది నిందితులుగా ఉన్నారు. పోలీసులు 9 మందిని అరెస్టు చేయగా.. సృజన్ పరారిలో ఉన్నాడు. సృజన్ 2009 బ్యాచ్కు చెందిన ఆర్ఎస్ఐ. 2012లో సివిల్ ఎస్ఐగా వచ్చాడు. కర్నూలు జిల్లాలో సి.బెళగల్, కర్నూలు ట్రాఫిక్, ట్రాన్స్కో, సీఐడీ విభాగాల్లో పని చేశాడు. ప్రస్తుతం డీఐజీ కార్యాలయంలో ఉన్నారు. 9 మంది నిందితుల్లో కర్నూలు బీ.క్యాంపు బిషప్ చర్చి ప్రాంతానికి చెందిన సందీప్ కుమార్ సూడో పోలీస్ ఇన్స్పెక్టర్ సీఐడీగా వ్యవహరించాడు.

# రూ కోటి స్వాధీనం

**ఒంగోలు** ప్రకాశం జిల్లాలోని టంగుటూరు టోల్ ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న కోటి రూపాయలు నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో చెన్నై నుండి గుంటూరు వెల్తున్న ఒక కారులో పోలీసులకు నగదు కనిపించాయి. దీంతో కారుతో పాటు అందులో ఉన్న రామస్వామి ప్రతాప్, ఫరూక్ అబ్దుల్లా, పరమశివులను పోలీసులు స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టారు. విచారణలో వీరు ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్నట్టు తేలింది. వీరు పని చేసే సంస్థ గతంలో తమిళ సినిమాలు చిత్రీకరించినట్టు తెలుస్తోంది. యజమాని గుంటూరు లోని ఒకరికి నగదు ఇచ్చి రావాలని చెప్పడంతో తీసుకెళ్తున్నాట్లు వారు విచారణలో చెప్పారు. ఇంకా సరైన ఆధారాలు చూపకపోవడంతో ఆ డబ్బును సీజ్ చేసి ఆదాయ పన్ను అధికారులకు అందజేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# నెల్లూరుకి నారా భువనేశ్వరి

**నెల్లూరు** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక ప్రాణాలు కోల్పోయిన టిడిపి సానుభూతిపరులను నిజం గెలవాలి పేరుతో నారా భువనేశ్వరి పరామర్శిస్తున్నారు. గురువారం నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కొమ్మి హరిజనవాడలో తాడిపర్తి సుధాకర్ కుటుంబాన్ని భువనేశ్వరి ఓదార్చనున్నారు.నాడు చంద్రబాబు నాయుడు పై టీవీలో వస్తున్న కథనాలకు కలత చెంది ఆరోగ్యం క్షమించడంతో సుధాకర్ మృతి చెందారు. ఈ కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బొల్లినేని రామారావు పర్యవేక్షిస్తున్నారు.

## ఏసీబీ వలలో

# వీఆర్వో, వీఆర్ఏ

**కర్నూలు** కర్నూలు జిల్లా, గోనేగండ్ల మండల తహశీల్దార్ కార్యాలయం లో ఏసిబి దాడులు మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఏసీబీ దాడుల్లో కైరవాడి వీఆర్వో బోయ రామకృష్ణ ,వీఆర్ఏ తలారి బోయ మల్లేష్ లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వివరాలలోకి వెళితే కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల కేంద్రమైన. తాసిల్దార్ కార్యాలయం పై డిజిపి రవీంద్రనాథ్ ఆదేశాల మేరకు. ఏసీబీ అధికారులు దాడులు.కైరవాడి గ్రామస్తుడైన రైతు బోయ సారాయి మద్దయ్య కుమారుడు మల్లి అలియాస్ హనుమంతు. పొలం పాస్ బుక్ అడంగల్ కోసమని వీఆర్వో రామకృష్ణకు. సంప్రదించాడు.తన పొలం అడంగల్ ఎక్కియ్యడానికి. మల్లీ అలియాస్ హనుమంతు దగ్గర.. పదివేలు లంచం తీసుకుంటుండగా. ఏసీబీ అధికారులు దాడులు చేసి. రెడ్ అండ్ గా పట్టుకున్నరు.వీఆర్వో.దగ్గర. పట్టుకున్న 10000 కాకుండా. మిగతా వేరే అమౌంటు. 8750. అలాగే వీఆర్ఏ దగ్గర. 26,430. డబ్బులు దొరికాయి. మొత్తం డబ్బుతోపాటు వీటిపై విచారణ. చేపట్టారు.ఈ దాడుల్లో ఏసీబీ.డిఎస్పి వెంకటాద్రి.ఏసీబీ సీఐ.తేజేశ్వర్.తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లపై శ్రీశైల దేవస్థానం సమీక్షా సమావేశం

**ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 01 నుండి 11 వరకు అనగా 11 రోజులపాటు నిర్వహింపబడనున్నాయి.**
**ఈ సందర్భంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు సమీక్షాసమావేశం నిర్వహించబడింది.**
**శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలన్నారు.**
**ఉచిత దర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్లన్నింటినీ గత సంవత్సరంకంటే వీలైనంత మేరకు పెంపుదల చేయాలన్నారు. క్యూలైన్లన్నీ ధృడంగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు.**





శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)ఈ ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటికే ఈ నెల 18వ తేదీన ప్రాథమిక సమావేశం నిర్వహించబడింది. ఆ సమావేశంలో తీసుకోబడిన ఆయా నిర్ణయాలకు అనుసరించి వివిధ విభాగాలలో చేపట్టబడిన చర్యలను కార్య నిర్వహణాధికారి సమీక్షించారు. ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ అన్ని విభాగాల వారు కూడా బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నము కావాలన్నారు. ఏర్పాట్లన్ని కూడా ముందస్తుగానే పూర్తి కావాలన్నారు. ప్రతి విభాగం కూడా ఇప్పటికే రూపొందించుకున్న ఆక్షన్ ప్లాన్ (ఏర్పాట్ల ప్రణాళిక) అనుసరించి ఆయా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు బ్రహ్మోత్సవాల ప్రారంభంనాటికంతా అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు. తరువాత ఉత్సవాలలో నిర్వహించాల్సిన ఆయా వైదిక కార్యక్రమాలు, వాహనసేవలు, స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ, ఉత్సవాల సమయములో ఆలయ వేళలు, దర్శనం ఏర్పాట్లు మొదలైన వాటి గురించి చర్చించారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైన చోట్ల చేయవలసిన ఏర్పాట్లను కూడా ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. అటవీశాఖ వారి సహకారముతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. అదేవిధంగా గతంలో వలనే శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. శివదీక్షా శిబిరాల వద్ద జ్యోతిర్ముడి సమర్పణకు అవసరమైన సదుపాయాలను కల్పించాలన్నారు. ఉచిత దర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్లన్నింటినీ గత సంవత్సరంకంటే వీలైనంత మేరకు పెంపుదల చేయాలన్నారు. క్యూలైన్లన్నీ ధృడంగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు. క్యూకాంప్లెక్స్ నందు మరియు క్యూలైన్ల యందు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. నిరంతరం మంచినీరు, బిస్కెట్లు, అల్పాహారం మొదలైనవాటిని అందజేస్తుండాలన్నారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు ఆరుబయలు ప్రదేశాలలో పైప్ పెండాల్స్, షామియానాలు మొదలైన వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తాత్కాలిక వసతి ప్రదేశాలలో తప్పనిసరిగా మంచినీటి ఏర్పాటు ఉండాలని కూడా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే తాత్కాలిక వసతి ప్రదేశాలలో తగినన్ని విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్ర పరిధిలో అవసరమైన చోట్ల అదనపు కుళాయిలను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ముఖ్యంగా అన్నీ శౌచాలయాలలో కూడా నిరంతరం శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. పార్కింగ్ ఏర్పాట్లు, సామానులు భద్రపర్చుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు మరియు భద్రతా విభాగం ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సారి అదనపు ప్రదేశాలలో కూడా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ప్రదేశములోనూ తగినంత విద్యుద్దీపాలంకరణ ఉండాలన్నారు. ఆరుబయలు ప్రదేశాలలో కూడా తగినన్ని విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని అవసరమైనచోట్ల సమాచార బోర్డులను మరియు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని మరియు శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. భక్తులను అలరించేందుకు ధార్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల అధికారి వారిని ఆదేశించారు. ముఖ్యంగా ధార్మిక ప్రవచనాలు, హరికథలు, భక్తిరంజని, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు.

ఉత్సవాలలో పుష్పాలంకరణను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అధ్యాపక (స్థానాచార్యులు), సీనియర్ వేదపండితులు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, సహాయ కమీషనర్, అన్నివిభాగాల సహాయ కార్యనిర్వహణాధికారులు, ప్రచురణల విభాగం సంపాదకులు, ప్రజాసంబంధాల అధికారి, అన్నివిభాగాల పర్యవేక్షకులు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు (ఐ /సి), అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో ఆగని అడ్డగోలు అక్రమ నిర్మాణాలు

## - అనుమతులకు చేపట్టే నిర్మాణాలు పొంతన ఎక్కడ.?
## - పట్టించుకోని అధికారులు - చేతి వాటం ప్రదర్శిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది







**కాప్రా(ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలోని పలు డివిజన్లలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డు అదుపు లేకుండా పోయింది. తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఏలాంటి పొంతన లేకుండా అడ్డగొలు నిర్మాణాలు చేపడుతున్నా సర్కిల్ లో పట్టించుకునే నాధుడే కరువైయ్యారు. కాప్రా,ఏ.ఎస్ రావునగర్, చర్లపల్లి, హెచ్ బి కాలనీ డివిజన్ లలో వెలుసున్న అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యంగా వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది అందినంత దండుకోని అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం డివిజన్ పరిదిలోనే పదుల సంఖ్యలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ లోపించడంతో నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బందిని మచ్చిగ చేసుకుంటే నిబంధనలు లేక్కలొకి రావనే దీమాతో వ్యవహరిస్తున్నారు. రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకుని పూర్తిగా కమర్షియల్ మార్చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండి కొడుతున్నారు. ఇక్కడే ప్రమధాకరంగా హైటెన్షన్ విద్యుత్ తీగలున్నా అవేమి పట్టనట్లుగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. తమకు స్థానిక కార్పొరేటర్ల అండ ఉందని బహిరంగనా చెప్పుకుంటూ యథేచ్ఛంగా నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇటు అదికారులతో పాటు ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉండటంతో అక్రమ నిర్మాణాలకు అడ్డుఅదుపు లేకుండా పొంతుందని స్థానికులు విమర్శిస్తున్నారు. పలుకుబడి లేని సామన్యుడు చేపడుతున్న నిర్మాణాలపై సవాలక్ష అంక్షలు విధించే టౌన్ ప్లానింగ్ అధికారులు పలుకుబడి ఉన్న వ్యక్తుల జోలికి అసలు వెళ్లకపోవటం అవినీతి అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనం. పలుమార్లు అక్రమ నిర్మాణాల పై సంబంధిత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన కేవలం నోటీసులు పంపి చేతులు దులుపుకుంటున్నారని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎస్పివిఆర్ స్కూలును తెరవాలి

**రామచంద్రపురం** ద్రాక్షారామంలో గతసంవత్సరం మూసివేసిన ఎస్పివిఆర్ హైస్కూల్ తిరిగి తెరవాలని అందులో చదువుకున్న పూర్వ విద్యార్థులు మరియు చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు ఈరోజు ద్రాక్షారామ బోసు బొమ్మ సెంటర్లో దీక్ష చేపట్టారు. దీనికి మద్దతుగా వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు అన్ని స్వచ్ఛందంగా మూసివేసి బందుకు మద్దతు ప్రకటించారు. గతంలో స్కూలు తెరవాలని పోరాడిన వారిపై నమోదయిన కేసులు ఉపసంహరించాలని అందోళనకారులు డిమాండ్ చేసారు.

# ఇసుక తరలింపుపై ఘర్షణ

**ఏలూరు** పెదవేగి మండలం లక్ష్మీపురంలో మంగళవారం రాత్రి రెండు రాజకీయ పార్టీల నాయకులు బాహా బాహి కి దిగారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులకు తెగబడ్డారని సమాచారం. ఇంతకీ గొడవకు కారణం పోలవరం గట్టు మట్టి ని జిల్లా అధికారుల అనుమతి తో దెందులూరు పరిధిలో బై పాస్ ప్రక్కన దెందులూరు నియోజక వర్గ వై సి పి కార్యకర్తల సన్నాహక సమావేశ స్థలం చసదును చేయడానికి తరలిస్తున్ఆరు. ఈ సమాచారం తెలుసుకున్న కొంతమంది మట్టి తరలింపు ను అడ్డుకోవడం తో రెండు వర్గాల మధ్య వివాదం రేగి ఒకరిపై ఒకరు ఢీ అంటే ఢీ అంటూ దాడులు చేసుకున్నట్టు తెలిసింది. ఈ ఘటనలో కొన్ని వాహనాలు కూడా ధ్వంసం అయ్యాయని అనుకుంటున్నారు. ఇద్దరికి దెబ్బలు గట్టిగా తగిలాయని అనుకుంటున్నారు.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



**మదనపల్లి** బెంగళూరు రోడ్డులోని టీచర్స్ కాలనీలో బుధవారం ఉదయం ఉరి వేసుకుని ఓ మహిళ బలవన్మరణం చెందిన విషాదకర సంఘటన వెలుగు చూసింది.

టీచర్స్ కాలనీలో కాపురం ఉంటున్న చంద్రశేఖర్ భార్య విద్యారాణి (45) క్షనికావేశంలో ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి ఆమెను జిల్లా ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు పరీక్షించిన ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు తెలిపారు. తాలూకా సిఐ ఎన్.శేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పని చేసే వాహనాన్ని మూలన పెట్టారు

## - 20 లక్షల రూపాయల ప్రజాధనం వృధా



**బద్వేలు** బద్వేలు మున్సిపాలిటీలో ప్రజాధనం వృధా అవుతుంది అందుకు మచ్చుతునక వీధులను శుభ్రం చేసే యంత్రమే ప్రత్యక్ష నిదర్శనం . తెలుగుదేశం పార్టీ హయాంలో మున్సిపల్ చైర్మన్ గా సోమేశుల పార్థసారథి ఉన్నప్పుడు దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి యంత్రాన్ని కొనుగోలు చేశారు. యంత్రాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారు. ప్రధాన విధుల్లో ఈ యంత్రంతో కొద్దిరోజులపాటు శుభ్రం చేశారు. కొద్దిరోజుల పాటు ట్రైలర్ను కూడా చేశారు. మున్సిపాలిటీకి మంచి రోజులు వచ్చాయని ప్రజలు భావించారు. యంత్రం బాగా పనిచేస్తుందని అధికారులు కూడా కితాబు ఇచ్చారు. ఆ తరువాత ఏమైందో గాని యంత్రాన్ని పక్కన పెట్టేశారు. ఈ యంత్రం నడిపేందుకు నియమించిన సిబ్బందిని కూడా వేరే పనులకు ఉపయోగించుకుం టున్నారు. ఎంతో ఉపయోగపడే యంత్రాన్ని ఎందుకు మూలన పెట్టారు అధికారులకే తెలియ వలసి ఉంది. యంత్రం మూలన పెట్టడంతో దాదాపు 20 లక్షల రూపాయలు ప్రజాధనం వృధా అయ్యిం ది. యంత్రం విషయంలో సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# మైలార్ దేవ్ పల్లిలో దోపిడీ దొంగల బీభత్సం

## - సెక్యూరిటీ గార్డ్ దారుణ హత్య

**రంగారెడ్డి** ఆరంఘర్ చౌరస్తా లో ఓ పరిశ్రమలో దొంగతనం చెయ్యడానికి వచ్చిన దొంగలు సెక్యూరిటీ గార్డు పై దాడి చేసారు. విచక్షణారహితంగా కొట్టడ్డంతో స్పాట్ లో నే వాచ్ మెన్ ఆసిఫ్ చనిపోయాడు. దొంగలు ఆరు సిసి కెమెరాలు, విలువైన ఐరన్ రాడ్స్ దొంగలించారు. ఉదయాన్నే సెక్యూరిటీ గార్డ్ హత్యకు గురి కావడం గమనించిన యజమాని పోలీసులకు సమాచారమిచ్చాడు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ బృందం ఆధారాలు సేకరించింది. పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టారు.

# బ్రేకులు ఫెయిల్..ఆర్టీసీ బస్సు బీభత్సం

**హైదరాబాద్** హయత్ నగర్ పరిధి భాగ్యలత అయాన్ డిజిటల్ సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. దిల్ సుఖ్ నగర్ డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో ముందున్న ఆటోలు, బైక్లు, కార్లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ ఆటోలోని మహిళ తల పగిలి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొందరికి గాయాలవగా వారిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. కాగా బస్సు బ్రేక్ ఫెయిలైందని డ్రైవర్ అరిచాడని స్థానికులు తెలిపారు.

# బిల్ కలెక్టర్‌పై దాడి విద్యుత్ సిబ్బంది ధర్నా

**హైదరాబాద్** విద్యుత్ బిల్ కలెక్టర్ రాజినీష్ బాబుక్ పై దాడికి నిరసనగా టీఎస్ యుఈ ఈయు – సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో అస్మాన్ ఘడ్ విద్యుత్ డి ఈ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కూర్మగుడా కార్పొరేటర్ మహాపారా ఇంటి బకాయి ఉండటంతో వెళ్లిన విద్యుత్ ఉద్యోగి పై కుటుంబ సభ్యులు దాడి చేయడం దారుణమని అన్నారు. విద్యుత్ కార్మికుల పై ఇలాంటి దాడులు జరుగకుండా యాజమాన్యం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని. పాతబస్తీలో విద్యుత్ కార్మికులు విధులు నిర్వహించాలంటే భయభ్రాంతులకు గురైతున్నారు అంటూ వాపోయారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు.

# భర్త రెండవ వివాహం చేసుకున్నాడని భార్య ఆత్మహత్య

## - మైలార్ దేవ్ పల్లి లక్ష్మీ గూడలో ఘటన

**రంగారెడ్డి** భర్త రెండవ వివాహం చేసుకున్నాడని భార్య వేణుదేవి ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో తన గది లో ఆత్మహత్య చేసుకుంది. తను ఉండగా భర్త ధర్మేంద్ర రెండవ వివాహం చేసుకోవడాన్ని జీర్ణించుకోలేకపోయింది. తన భర్త తనకు కాకుండా పోతున్నాడని తీవ్ర మనస్తాపం చెందింది. ఆ భయం తోనే ఆత్మహత్య కు పాల్పడింది. స్థానికులు 100 కు ఫోన్ చేసి సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

### లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించకపోతే..

## పథకాలు కట్' కేంద్రమంత్రి స్ట్రాంగ్ కౌంటర్..

**న్యూఢిల్లీ** కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి. కాంగ్రెస్ గ్యారంటీలంటేనే 'నో గ్యారంటీ' అని పేర్కొన్న ఆయన.. అధికారంలోకి వచ్చి ఆ పార్టీ ఇప్పటివరకు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నెరవేరుస్తామన్న హామీలను పూర్తి చేయలేదని మండిపడ్డారు. హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు బెదిరింపులకు దిగుతూ ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటోందన్నారు ప్రహ్లాద్ జోషి. వచ్చే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేయకపోతే హామీలన్నీ రద్దు చేస్తానని ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్సీ బాలకృష్ణ ప్రకటించారు. అభివృద్ధి పథకాలకు కత్తెర వేసిన కాంగ్రెస్.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. ఇప్పుడు బెదిరింపులకు దిగుతోందని ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ విషయాలన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని.. వచ్చే లోక్సభ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతారని ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు.అసలేం జరిగిందంటే..ఇటీవల జరిగిన ఓ సమావేశంలో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్సీ బాలకృష్ణ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్సభ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసి కాంగ్రెస్ను గెలిపించాలని.. లేదంటే ప్రభుత్వం గ్యారంటీలన్నింటిని రద్దు చేస్తుందని హెచ్చరించారు. 'ప్రజలు కాంగ్రెస్ను గెలిపిస్తే మేం గ్యారంటీలను కొనసాగిస్తాం, లేకుంటే ప్రజలు తిరస్కరించారు కాబట్టి వాటిని రద్దు చేస్తాం. మీకు హామీల కంటే దేవాలయాలు ఎక్కువ విలువ కలిగినవిగా భావించి.. గ్యారంటీలన్నీ ఆపేస్తాం. ఆ డబ్బుతో తాము కూడా దేవాలయాలు నిర్మిస్తాం. దేవాలయాల పేరుతో ఓట్లు అడుగుతాం, ఏమంటారు.?' అని కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ అంశంపై తాను రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మాట్లాడినట్లు బాలకృష్ణ పేర్కొన్నారు. 'మీకు(ప్రజలకు) హామీలు కావాలా, బియ్యం గింజలు కావాలా.. మీరు(సీఎం) ఇచ్చిన హామీల వల్ల ప్రజలు మనల్ని గెలిపించాలని, లేదంటే ఆ హామీలను రద్దు చేసి ఈ నిధులను అభివృద్ధికి వినియోగిస్తామని సీఎంకి చెప్పాను.' అని బాలకృష్ణ తెలిపారు.కాగా, కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్(గృహజ్యోతి), ప్రతి కుటుంబంలోని మహిళలకు(గృహలక్ష్మి) నెలవారీ రూ. 2,000 సహాయం, దారిద్ర్య రేఖకు దిగువన (ఃఖఐ) ఉన్న కుటుంబంలోని ప్రతి సభ్యుడికి 10 కిలోల బియ్యం ఉచిత పంపిణీతో పాటు నిరుద్యోగ యువతకు నెలవారీ భత్యం రూ. 3,000.. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ డిప్లొమా హోల్డర్లకు రెండేళ్ల పాటు(యువనిధి) రూ. 1,500, అలాగే పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ బస్సులలో(శక్తి) మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి హామీలను అమలులోకి తీసుకొస్తామని పేర్కొన్న సంగతి తెలిసిందే.

## ఇదో పురాతన సరస్సు..

**– ఇందులోని నీరు రాత్రికి రాత్రి కి.మీ వెనక్కు వెళ్లి రహస్యంగా అదృశ్యమవుతుంది..!**

ఈ సరస్సు ప్రపంచంలోని పురాతన సరస్సులలో ఒకటి. ఇది మిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడిందని నమ్ముతారు. ఈ సరస్సులోని నీరు సముద్రంలా ఉప్పగా ఉంటుంది. 1800ల ప్రారంభంలో ఈ సరస్సు చాలా పెద్దదిగా ఉండేది. కానీ 1840ల నాటికి అది ఎండిపోయిందని సమాచారం.ప్రపంచంలోని పురాతన సరస్సులలో జార్జ్ సరస్సు ఒకటి. ఈ సరస్సు ఆస్ట్రేలియాలోని కాన్బెర్రాకు ఈశాన్యంగా 40 కిమీ దూరంలో ఉన్న ఫెడరల్ హైవేకి దూరంగా ఉన్న పెద్ద సరస్సు. కానీ మీరు దీన్ని ఎప్పుడూ చూసి ఉండకపోవచ్చు. సరస్సు నీరు రాత్రిపూట ఒడ్డు నుండి ఒక కిలోమీటరు వరకు తగ్గుముఖం పట్టిందని, ఆపై రహస్యంగా అదృశ్యం అవుతుందని కథనాలు ఉన్నాయి. ఒక వెబ్ సైట్ నివేదించిన ప్రకారం, జార్జ్ సరస్సు ఎప్పుడు సరస్సులోకి ప్రవేశిస్తుందో, ఎప్పుడు వెళ్లిపోతుందో తెలియదు. సరస్సు నిండినప్పుడు ఇది 155 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. దాని తూర్పు చివర ఫెడరల్ హైవే అంచుతో కలుస్తుంది. అయితే దాని అన్ని జాడలు అదృశ్యమయ్యేంత వరకు ఎండిపోతాయి. సరస్సు పూర్తిగా ఎండిపోవడంతో అక్కడ జంతువులు మేత కోసం తిరుగుతుంటాయట. జార్జ్ సరస్సు ప్రపంచంలోని పురాతన సరస్సులలో ఒకటి. ఇది మిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడిందని నమ్ముతారు. ఈ సరస్సులోని నీరు సముద్రంలా ఉప్పగా ఉంటుంది. 1800ల ప్రారంభంలో ఈ సరస్సు చాలా పెద్దదిగా ఉండేది. కానీ 1840ల నాటికి అది ఎండిపోయిందని సమాచారం. ఆస్ట్రేలియన్ జియాలజిస్ట్ పాట్రిక్ డి డెకర్ మాట్లాడుతూ 1971లో చివరిసారిగా సరస్సు నిండుగా కనిపించింది. 1960ల చివరలో, జార్జ్ సరస్సు దాదాపు ఎండిపోయింది. 1986లో మళ్లీ ఎండిపోయిన ఈ సరస్సు 1996లో మళ్లీ నిండిపోయింది. ఆ తర్వాత 2002 నుంచి 2010 వరకు పూర్తిగా ఎండిపోయింది. 2016లో సరస్సులో చాలా నీరు కనిపించింది.

## డీఎస్సీకి ఏపీ కేబినెట్ ఆమోదం..!

**– రేపట్నుంచి టెట్కు దరఖాస్తుల స్వీకరణ**

**అమరావతి** రాష్ట్రంలోని ఉపాధ్యాయ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. సుమారు 6 వేల పోస్టులను డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేసేందుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే ఈసారి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీని విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత టెట్ నిర్వహించి, ఆ తర్వాత డీఎస్సీ నిర్వహించనున్నారు...

రాష్ట్రంలోని ఉపాధ్యాయ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. సుమారు 6 వేల పోస్టులను డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేసేందుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే ఈసారి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీని విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత టెట్ నిర్వహించి, ఆ తర్వాత డీఎస్సీ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో టెట్కు ఫిబ్రవరి ఒకటి నుంచి ఇన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తుల సంఖ్య ఆధారంగా పరీక్షల షెడ్యూల్ నిర్ణయిస్తామని సర్కార్ పేర్కొంది. దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణరే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. ఆ తర్వాత 10–15 రోజులు అటు ఇటుగా డీఎస్సీకి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది.

ఈ మేరకు డీఎస్సీలో 6 వేల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదనలు పంపగా.. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి టెట్, డీఎస్సీకి ఈ రోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. అనంతరం షెడ్యూల్ ప్రకటిస్తారు. తొలుత టెట్ నిర్వహించి, ఫలితాలు ఇచ్చిన తర్వాత డీఎస్సీ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందనే సంగతి తెలిసిందే. టెట్, డీఎస్సీ పరీక్షలను ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నారు.

ఈ రోజు నుంచి ఏపీ జూనియర్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ.. చివరి తేదీ ఇదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల భర్తీకి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ బుధవారం (జనవరి 31) నుంచి ప్రారంభం అవుతుంది. గత ఏడాది డిసెంబరు నెలాఖరున జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్లోని పోస్టులకు సంబంధించిన రోస్టర్ పాయింట్లు, ఇతర వివరాలను వెబ్సైట్లో పొందు పరిచినట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఓ ప్రకటనలో తెలిపింది. దరఖాస్తుల స్వీకరణకు ఫిబ్రవరి 20వ తేదీని చివరి తేదీగా ప్రకటించింది.

## సుఖాంతమయిన కిడ్నాప్ కేసు

**హైదరాబాద్** హైదరాబాద్ పాతబస్తీ పరిధిలో అపహరణకు గురైన ఆరేళ్ల బాలుడి కేసును హుస్సేన్ అలం పోలీసులు ఛేదించారు.

ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు...బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.ఈ నెల 23న పాతబస్తీ పరిధిలోని పేట్లబుర్జు ప్రభుత్వ మెటర్నిటీ ఆస్పత్రి ఆవరణలో ఆడుకుంటున్న శివ అనే బాలుడు అదృశ్యమయ్యాడు. బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. దక్షిణ మండలం ఆఅఖ ఆదేశాలతో చార్మినార్ ఏసీపీ నేతృత్వంలో 4 ప్రత్యేక బృందాలు బాలుడి ఆచూకీ కోసం రంగంలోకి దిగాయి. ఇద్దరు నిందితులను హయత్ నగర్ బస్ స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకొని అపహరణకు గురైన బాలుడిని రక్షించారు.

## కుటుంబ ఆత్మహత్యయత్నం

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం జీరుపాలెం గ్రామంలో విషాదం నెలకొంది. ఒకే కుటుంబంలో నలుగురు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. చిన్నారి భాగ్యశ్రీ అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే కారణమని గ్రామస్తులు అంటున్నారు. జేఆర్ పురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐబీపీఎస్ పీవో మెయిన్స్ ఫలితాలు

న్యూఢిల్లీ ప్రభుత్వ బ్యాంకు ప్రొబేషనరీ (ఐబీపీఎస్ పీవో) ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రైనీ పోస్టుల మెయిన్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్షకు హాజరైన రాసిన అధికారిక వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చు. కాగా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 3,049 పీవో, ఎంటీ ఖాళీల భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. ప్రిలిమినరీలో అర్హత సాధించిన వారికి గత ఏడాది నవంబర్ 5న మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన, మెడికల్ ఎగ్జామ్ అనంతరం అభ్యర్థుల తుది ఎంపిక జాబితా విడుదలవుతుంది.

## తిమ్మా నాయుడు పాలెంలో కాళహస్తీశ్వర స్వామి ఆలయ నూతన పునః నిర్మాణం..



**తిరుపతి :** తిరుపతి జిల్లా కోట మండలం తిమ్మా నాయుడుపాలెంలో వెలసివన్న పురాతన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ సంత కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ నూతన ఆలయ భూమి పూజ కార్యక్రమం శుక్రవారం జరగనుంది.ఈ ఆలయ పునః నిర్మాణ పనులను తిమ్మ నాయుడుపాలెంకు చెందిన గ్రామస్థుల పరిసర ప్రాంతాల ప్రజల సహాయ సహకారాలతో ఆలయ పునః నిర్మాణ పనులను(జీర్ణోద్ధారణ) ప్రారంభించనున్నారు. ఇందుకు వేద పండితులు ఈ నెల 2 వ తేదీన శు



క్రవారం ఉదయం 9-15,10-30 గంటలకు భూమి పూజ చేయాలని నిర్ణయించారు.ఇందుకోసం ఆ గ్రామస్థులు తమిళనాడు వివిధ ప్రాంతాల్లో పలు వృత్తుల్లో వున్న వారంతా హాజరు కానున్నారు. ఆలయ చరిత్ర తిమ్మ నాయుడుపాలెంలో ప్రస్తుతం ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం 16వ శతాబ్దంలో నిర్మించినట్లు శాసనాలు చెబుతున్నాయి.అటు తర్వాత ఈ ఆలయంలో ధూప దీప నైవేద్యాలను కీర్తి శేషులు మల్లాపు శివయ్య శెట్టి దాదాపు అరవై సంవత్సరాలు పాటు ఆలయ దూప దీప నైవేద్యాలను పరి రక్షించారు.ఆయన తదనంతరం 2005 వ సంవత్సరం నుంచి మల్లాపు రమేష్ కుమార్ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆలయ బాగోగులు దైనందిన పూజా కార్యక్రమాలు చూస్తూ వస్తున్నారు.1992, 2000 సంవత్సరంలో కుంభాభిషేకాలు జరిగాయి. ప్రస్తుత ఆలయ స్థానంలో నూతన ఆలయం పునః నిర్మించాలని నిర్ణయించారు.ఇందుకోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలతో ఆగమ శాస్త్ర పండితుల సూచనల మేరకు ఆ గ్రామ ప్రజలు నూతన ఆలయాన్ని పునః నిర్మించనున్నారు.

## సంక్షేమ పథకాలు రెట్టింపుకు జగనన్నను ఆశీర్వదించండి

**– టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి**



**తిరుపతి** జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించు కుంటే సంక్షేమ పథకాలు రెట్టింపు అవుతాయని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ప్రపంచంలో మరే రాజకీయ నాయకుడూ చేయని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించింది మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే అని అన్నారు. తిరుపతిలోని లక్ష్మీ పురం, అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధి, కట్టకింద ఊరు, ఖాదీ కాలనీ సచివాలయాల పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకంటే కార్యక్రమాల్లో భూమన కరుణాకర రెడ్డి ప్రసంగించారు. ఒక్కొక్క సచివాలయ పరిధిలోనే 20 నుంచి 40 కోట్ల రూపాయలు నేరుగా మీ ఖాతాల్లోనే జగనన్న జమ చేశారని చెప్పారు.

జగనన్న రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల 50 వేల కోట్ల రూపాయలు అందిచారని వెల్లడించారు. తిరుపతిలోనే 1,700 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. చంద్రబాబు తన పరిపాలనా కాలమంతా కలిపి 1,700కోట్ల రూపాయలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబుకు, పవన్ కల్యాణ్ కు ఓట్లు వేస్తే ఒక సంక్షేమ పథకం కూడా ఇవ్వరని అన్నారు. తిరుపతి అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని భూమన కోరారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, తమ్ముడు గణేష్, టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రా రెడ్డి, కార్పొరేటర్లు అనీష్ రాయల్, శేఖర్ రెడ్డి, కేతం జానకి, ఆదం సుదాకర్ రెడ్డి, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాలగిరి ప్రతాప్ రెడ్డి, బాలిశెట్టి కిశోర్, సురేంద్రనాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులు

**జగిత్యాల** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఓపెన్ కరాటేలో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులు, మంచిర్యాల జిల్లా లోని పద్మనాయక గార్డెన్ లో తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జనవరి 28 న మంచిర్యాలలో నిర్వహించారు. ఈ కరాటే పోటీల్లో కటాస్, కుమ్మితే విభాగాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ఇందూరి హర్షిత్ (3వ తరగతి) బంగారు పతకం, కుందారపు బన్నిధర్ (5వ తరగతి ) కాంస్య పతకం, జే. షణ్ముఖ తేజ (8వ తరగతి) రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసానికి, ఆత్మరక్షనకు కరాటే లాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ అల్లె రమేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉదయం పూట మాకు అనుమతి ఇవ్వండి

**హైదరాబాద్** శ్రీ రేణుక ఎల్లమ్మ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఈశ్వర్ బజార్ నుండి సైదాబాద్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.ఉదయం పూట ట్రాక్టర్లు రోడ్లపై తిరగవద్దని, రాత్రి వేళలో మాత్రమే పనులుచేసుకోవాలని సైబరాబాద్,రాచకొండ, హైదరాబాద్ పరిధిలో ఆదేశాలు ఇవ్వడం తమకు ఇబ్బందికరంగా మారిందని ట్రాక్టర్ డ్రైవర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళలో కాలనీలలో ట్రాక్టర్లు తిరగడం వల్ల ప్రజలకుఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు.ఉదయం వేళలో డాక్టర్లు నడిపించుకోవడానికి అనుమతి ఇవ్వాలని సైబరాబాద్,రాచకొండ, హైదరాబాద్ సిపిలను కోరారు.అనుమతించకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందని ఈఎంఐలు, కుటుంబాన్ని పోషించుకోలేని స్థాయికి వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.సీజ్ చేసిన ట్రాక్టర్స్ ను విడుదల చేయాలని కోరారు.

## పార్టీ మారను ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

**ఒంగోలు** నేను పార్టీ మారడం లేదు, నాపై వస్తున్న వార్తలు అవాస్తవమని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

నేను అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. మాగుంట ఎంపీగా ఉంటే అన్నీ నియోజికవర్గాలవారికి మంచిగా ఉంటుందని అధిష్టానానికి చెప్పానని అన్నారు. మిగిలిన నియోజికవర్గాల ఇంచార్జీలు, ఎమ్మెల్యేలకు లేని బాధ నాకెందుకుఎంపీగా మాగుంట ప్లేస్ ఎవరొచ్చిన నాకు ఇబ్బంది లేదు. మాగుంట లేకున్నా గెలిచే సత్తా నాకుందని అన్నారు.

### కాళహస్తిలో కాలభైరవుడికి విశేష అభిషేకాలు

దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో కాలభైరవ స్వామికి విశేషంగా అభిషేకాలు నిర్వహించారు.పాలు, పెరుగు, తేనె, సుగంధ ద్రవలతో అభిషేకం చేసి స్వామివారిని చక్కగాపుష్పాలతో అలంకరించి కర్పూర హారతి సమర్పించారు, విశేషంగా భక్తులు కాలభైరవ స్వామిని దర్శించుకున్నారు.

### శ్రీవారిని దర్శించుకున్న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి

**తిరుమల** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని నైవేద్య విరామ సమయంలో తమిళనాడు మాజీ సీఎం ఎడప్పాడి కె. పళనిస్వామి దర్శించుకున్నారు. వీరికి తమిళనాడు టీటీడీ చైర్మన్ శేఖర్ రెడ్డి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనంఅనంతరం ఆలయ రంగనాయక మండపంలో టీటీడీ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుగుల బేడీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

## తిరుమలలో ఎంపి లక్ష్మణ్

**తిరుమల** బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకులమండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మం పట్ల ఆదరణ పెరుగుతుందని లక్ష్మణ్ అన్నారు.సనాతన ధర్మ వ్యాప్తి కోసం మరింత కృషి చేయాలని కోరారు. ఈ ఏడాది జనవరి 22 సువర్ణ అక్షరాలతో లికించబడుతుందన్నారు. 500ఏళ్ల నాటి కల రామమందిర నిర్మాణం జరిగిందని... 22న రామ మందిరాన్నిప్రారంభించడం శుభదాయకమి చెప్పారు.

## ధనుష్ షూటింగ్ అనుమతి రద్దు

**తిరుపతి** తిరుపతిలో హీరో ధనుష్ సినిమా షూటింగ్ కు సంబంధించి రేపటి అనుమతిని రద్దు చేశారు తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని రద్దు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు..కాగా.. రేపు గోవింద రాజస్వామి ఆలయం వద్ద షూటింగ్ చేసి తీరుతామని చిత్ర యూనిట్ ప్రకటించింది. షూటింగ్ చేస్తే అడ్డుకుంటామని, భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని బీజేపీ వార్నింగ్ ఇచ్చింది. కాగా.. ఈ వివాదం పెద్దదికావడంతో రేపటి సినిమా షూటింగ్ కు పోలీసులు అనుమతి రద్దు చేశారు.ఇదిలా ఉంటే.. ఉదయం అలిపిరి గరుడ సర్కిల్ వద్ద చిత్ర యూనిట్ షూటింగ్ నిర్వహించింది. అలిపిరి రోడ్డులో నగర ప్రధాన వీధుల్లో సినిమాషూటింగ్ చేశారు. దీంతో.. భక్తులు, విద్యార్థులు, అంబులెన్స్ లు, నగర ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. అంతేకాకుండా.. షూటింగ్ పేరుతో గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ప్రశ్నించిన వారిపై బౌన్సర్లతో దాడిచేశారని భక్తులు ఆరోపించారు.ఈ క్రమంలో.. తిరుపతి ప్రధాన రోడ్లపై సినిమా షూటింగ్ లకు అనుమతి ఇవ్వవద్దని పోలీసులకు ఫిర్యాదు చేశారు. టెంపుల్ సిటీలో సినిమా షూటింగ్ లకు అనుమతి ఇచ్చిన వారిపై ఈస్ట్ పోలీసులకు బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఆధ్యాత్మిక క్షేత్రం.. అది తిరుమలకు వెళ్ళే రోడ్డు.. ఎలా షూటింగ్ అనుమతి ఇస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రేపటి షూటింగ్ అనుమతి రద్దు చేయాలనిబీజేపీ డిమాండ్ చేయగా.. తాజాగా సినిమా షూటింగ్ కు సంబంధించి రేపటి అనుమతిని రద్దు చేశారు.

## ఎస్సైపై మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు

**రాచకొండ** రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధి మేడిపల్లి ఎస్సై శివకుమార్ సివిల్ తగాదాల్లో తలదూర్చుతున్నడని మహిళా కానిస్టేబుల్ నాగమణి ఆరోపించింది. తమ ఇంటిని కబ్జా చేస్తున్నారంటూ మేడిపల్లి పోలీసులను ఆశ్రయించాను. అక్కడి ఎస్సై శివకుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ కబ్జాదారులకు సహకరిస్తున్నడని ఆమె ఆరోపించింది.

కనీసం దర్యాప్తు చేయకుండా కేసులు నమోదు చేస్తున్నారంటూ కన్నీరు పెట్టుకుంది. ఎస్సై శివకుమార్ వ్యవహారంపై రాచకొండ సీపీ విచారణ జరిపి న్యాయం చేయాలని కోరింది.

### ఉద్యమంతో ప్రత్యేక హోదా సాధించాలి

**శ్రీకాకుళం** తమిళనాడు లోని జల్లికట్టు తరహా ఉద్యమం చేసి ఎపి కి ప్రత్యేక హోదా తెచ్చుకోవాలని సిబిఐ మాజీ జేడీ వివి లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు..ప్రత్యేక హోదా కోసం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సంఘటితంగా ఉద్యమించాలని కోరారు.

బుధవారం శ్రీకాకుళం లో ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.రాష్ట్రంలో ని అధికార ప్రతిపక్ష పార్టీలు చిత్త శుద్ధితో హోదా కోసం పోరాటం చేయడం లేదని ఆయన ఆరోపించారు.ప్రత్యేక హోదా సాధన సమితి ద్వారా ఎన్నికల ముందు హోదా, విభజన హామీల కోసం ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రజల మధ్యకు వస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదని..రాజకీయ పార్టీల స్వార్థం కోసం ముగించబడిన అధ్యాయం అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక హోదా అంశం మళ్ళీ తెరమీదకి వస్తోందని ప్రజలు ఏ పార్టీని నమ్మవద్దని అన్నారు.పార్లమెంట్ లో బడ్జెట్ సమావేశాలను వైసిపి టిడిపి ఎంపి లు అడ్డుకోవాలన్నారు.

## కంప్యూటర్ శిక్షణ కోసం విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిటింగ్ ప్రోగ్రాం

**డోన్** డోన్ పట్టణం పాతపేట లో బుధవారం ఉదయం జడ్పీ హై స్కూల్ యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి ఆద్వర్యంలో 9,10 విద్యార్థులకు వొకేషనల్ ట్రైనర్ అల్లిపీరా, మహేష్ డోన్ పట్టణం లోని కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ఫోటాన్ ఇన్స్టిట్యూట్ కు తీసుకెళ్లి, శిక్షణ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఫోటాన్ ఇన్స్టిట్యూట్ అధినేత సాయినాథ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వొకేషనల్ కోర్సు చదివించడం వల్ల, వారు టెక్నికల్ గా అభివృద్ధి చెంది, వారు జీవితం లో రాణించాలని కోరారు. కంప్యూటర్ కోర్సులు సి, సి+, జావా లాంటి కోర్సులతో పాటు మైక్రోసాఫ్ట్ వర్డ్, విండోస్, ఎక్సెల్, టైపింగ్ పై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట రమణ, శ్రీనివాసులు, ప్రసాద్ రావు, కంప్యూటర్ ఫ్యాకల్టీ కిరణ్, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలకు అదనపు గదులు

# రోటరీ క్లబ్ ఆర్థిక సహాయం

**హైదరాబాద్** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం హర్షనీయమని స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాల కొరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణి అన్నారు. ఫిలింనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణం చేపట్టిన రోటరీ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అదనపు గదులకు విద్యాశాఖ అధికారిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాధికారిని రోహిణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం మంచి పరిణామమని, హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు రోటరీ క్లబ్ సంస్థ సేవలు చేయడానికి ముందుకు రావలసిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం రోటరీ క్లబ్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల కొరకు స్వచ్ఛంద గా పనిచేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు

### ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సెక్యూరిటీని

# తగ్గించడంపై రఘువీరారెడ్డి ఆగ్రహం

**విజయవాడ :** ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సెక్యూరిటీని ప్రభుత్వం తగ్గించడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తొలుత 4+4 గా ఉండే భద్రతను ఆ తరువాత 2+2కు తగ్గించారని కాంగ్రెస్ పేర్కొంది. ఇప్పుడు తాజాగా ఆ భద్రతను 1+1 కు తగ్గించారని తెలిపింది. అయితే తనకు భద్రత పెంచాలని జనవరి 22న ఏపీ డీజీపీకి షర్మిల లేఖ రాశారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో రఘువీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. భద్రత తగ్గించడంపై "ఎక్స్" వేదికగా రఘువీరా ట్వీట్ చేశారు. "ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి 4+4 సెక్యూరిటీ కలిగి ఉండే వారు. ప్రజాక్షేత్రంలో చురుకుగా ఉన్న ఈ తరుణంలో 2+2 కు తగ్గించారు. ఇప్పుడు మరలా 1+1కు తగ్గించారు. కార్యకర్తల సమావేశాల నిమ్మిత్తం మేము రాష్ట్రముంతా తిరిగినప్పుడు.. ఎన్నికల తరుణంలో, ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడం నేను గమనించాను. కాబట్టి అత్యవసరంగా, తక్షణం షర్మిల కోరిన విధంగా 4+4 సెక్యూరిటీ... ఎస్కార్ట్ వాహన సౌకర్యం కల్పించగలరు" అంటూ ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌ని ఉద్దేశించి రఘువీరా రెడ్డి ట్వీట్ చేశారు.

# మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు నుండి మున్సిపల్ డబ్బులు రికవరీ చేయాలి

- ఒక కోటి 8 లక్షల రూ.. మునిసిపాలిటీ ఖజానాలో జమ చేయాలి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల** బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అక్రమంగా మున్సిపల్ సిబ్బందిని గత పది సంవత్సరాలుగా తన సొంత అవసరాల కోసం ఉపయోగించుకుంటూ ఇళ్లలో వ్యకిగత పనులు చేయించు కుంటున్నాడని, వారికి ఇచ్చే జీతాలు ప్రభుత్వ ఖజానా నుండి జీతాలు చెల్లిస్తున్నారని కృష్ణారావు ఆరోపించారు.. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యేగా పనిచేసిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపాలిటీకి సంబంధించినటువంటి ఆరుగురు సిబ్బందిని తన వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకుంటున్నారని దీని కోసం ప్రభుత్వ ఖజానా నుండి ఇప్పటి వరకు కోటి 8 లక్షల రూపాయలు చెల్లించారని ఇది దారుణమన్నారు.. ఒక వైపు పారిశుద్ధ్య లోపంతో సీజనల్ వ్యాధులు వస్తుంటే సిబ్బందిని తన సొంత అవసరాల కోసం వినియోగించడం ఎంత వరకు సమంజసం అని జువ్వాడి కృష్ణారావు నిలదీశారు.. ఆరుగురు సిబ్బందికి నెలకు 15,000 చొప్పున ఒక కోటి 8 లక్షల రూపాయలు ఈరోజు వరకు ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించారని ఈ కోటి ఎనిమిది లక్షల రూపాయలు స్థానిక మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు నుండి రికవరీ చేసి కోరుట్ల మునిసిపాలిటీలకు జమ చేయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు.. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, దిలీప్, ఇంద్రాల హరీష్, సైదు గంగాధర్, తెలు రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు..

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**– ఆర్డీవో నర్సింహా మూర్తి**

**జగిత్యాల** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జగిత్యాల ఆర్డీవో కే.నర్సింహ మూర్తి అన్నారు.బుధవారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో కే.నర్సింహ మూర్తికి అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు ప్రత్యేక పుస్తకంను,2024 డైరీలను పుష్పగుచ్చం తో అందించారు...ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష ,జరిమానా విధించే వీలుందన్నారు.

గతంలో టీ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా సేవలు అందించిన సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్దుల సంరక్షణ చట్టం మేరకు తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ పరిష్కారం కోసం కృషి చేయడం పట్ల అభినందించారు. .అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ ప్రజా ఆర్డీవో గా కొద్ది కాలానికే నర్సింహ మూర్తి పేరు తెచ్చికున్నారని,వయోధికుల కేసుల పరిష్కారం లో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. . , గతంలో డివిజన్ లో పరిష్కారం అయిన పలు కేసులను విలేకరులకు వివరించారు. తమ రాష్ట్ర అసోసియేషన్ ప్రభుత్వం గుర్తింపు పొందిందని,ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు అభ్యర్ధన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు ఆదేశాలు జారీ చేస్తామని, సమస్యల్ని పరిష్కారిస్తామన్నారని,హైదరాబాద్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కు భవన నిర్మాణంకు ప్రభుత్వ స్థలం కేటాయించి,ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏవో.తఫజుల్ ,సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,గౌరవ సలహా దారు జీ.ఆర్.దేశాయ్, పురుషోత్తమ రావు,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎండి.యాకూబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సతీష్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం భాస్కర్,ఉపాధ్యక్షులు ఎం.డి.ఎక్బాల్,సయ్యద్ యూసుఫ్, నాయకులు వేముల దేవరాజం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, జిల్లా,డివిజన్ మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలుగా మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ ప్రెసిడెంట్ బాల్మూర్ వెంకట్ బుధవారం నాడు శాసన మండలి ఛైర్మెన్ చాంబర్ లో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేసారు.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైయారు. మండలి ఛైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు. టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ప్రొఫెసర్ కోదండరాం ,అమీర్ అలీ ఖాన్ ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు హాజరు అయ్యారు.

# జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఫిబ్రవరి 01వ తేది నుండి 29 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఆయన సూచించారు.

# మద్యం సేవించి వాహనాలు

- నడిపితే జరిమాన.. జైలు తప్పదు..
- రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- గడిచిన 30 రోజులో మద్యం సేవించి వాహనలు నడిపిన 1044 మంది పై కేస్ లు
- జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ వెల్లడి



**జగిత్యాల** గడిచిన 30 రోజులో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 1,044 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగింది అని ఇందులో 334 మంది వ్యక్తులకు కోర్టు ద్వారా రూ. 3,19,500 జరిమానలు విధించడం జరిగిందిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-ఎఎ కేసు లు నమోదు చేయడం జరుగుతుందని జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

# పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు పెంపు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల** పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.. గతంలో విధించిన గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్లపై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. బైక్, ఆటోలకు 80 %, ఆర్టీసీ బస్సులకు 90 %, ఇతర వాహనాలకు 60 % డిస్కౌంట్ ప్రకటించింది.

ఈ యొక్క రాయితీ అవకాశాన్ని వాహనదారుల సద్వినియోగం చేసుకుని, వాహనాలపై ఎలాంటి జరిమానా లేకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ఉజ్వల భవిష్యత్తుకు మల్టీ విద్యను అభ్యసించాలి

**- డాక్టర్.జే. శ్రీనివాసరావు**



**ఆత్మకూరు...** నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ఏ.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కే ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యను అందించే అభ్యసించాలని అలాంటి విద్యను అభ్యసించిన వారు పోటీ ప్రపంచంలో ఉద్యోగావకాశాలు ఉంటాయని పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా మల్టీ విద్యను అందిస్తున్న ఏకైక విద్యా సంస్థ కే.ఎల్.డీమ్డ్ యూనివర్సిటీ అని తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షకు ప్రతిభా చాటిన విద్యార్థిని విద్యార్థులకు 100 కోట్ల రూపాయల మేరకు మెరిట్ స్కాలర్షిప్ ను తమ సంస్థ అందిస్తుందని తెలియజేశారు. కే.ఎల్.డీమ్డ్ విశ్వ విద్యాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పిస్తూ ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని అత్యుత్తమమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ 100% క్యాంపస్ ప్లేస్మెంట్ ను అందిస్తున్నారని తమ విశ్వవిద్యాలయ సంస్థలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు 4600 మందికి పైగా ఫ్రీ క్యాంపస్ ప్లేస్మెంట్ ఆఫర్ పొంది 40 లక్షల నుండి 60 లక్షల వరకు అత్యధిక వేతనాలు పొందిన వారు మా విద్యార్థులని చెప్పటంలో గర్వంగా ఉందని తెలిపారు. తమ యూనివర్సిటీ సొంత పరిజ్ఞానంతో చిన్న తరహా ఉపగ్రహం కేఎల్ శాటిలైట్ ను గత సెప్టెంబరు మాసంలో భూమికి సుమారు 35కిలోమీటర్లు ఎత్తు వరకు వాతావరణం వస్తున్న మార్పులను పర్యవేక్షిస్తూ పరిశోధన చేయడానికి ఆకాశంలో శాటిలైట్ ను ఉపగ్రహాన్ని పంపించడం లో తమ విద్యా సంస్థ విద్యార్థిని విద్యార్థులు విజయం సాధించారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఏడుగురు ఫైనల్ విద్యార్థులు అమెరికాకు చెందిన అంతర్జాతీయ కంపెనీలలో 50 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సాధారణ డిగ్రీ చదువులు నేటి పోటీ ప్రపంచంలో నిలబడక సాధారణ డిగ్రీలు చదివిన యువకులు 5వేలకు 6వేలకు ప్రైవేటు సంస్థల్లో వెట్టిచాకిరి చేస్తున్నారని, విద్యార్థులు ఇంటర్మీడియట్ చదివే సమయంలో సరైన అవగాహనతో భవిష్యత్తులో పనికొచ్చే కోర్సులను చేరి వారి ఉజ్వల భవిష్యత్తుకు వారే సరైన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ఈ పోటీ ప్రపంచానికి తగ్గట్టు కె.ఎల్.డీమ్డ్ యూనివర్సిటీ సరికొత్త విద్యా విధానాలతో మల్టీ విద్యను విద్యార్థిని విద్యార్థులకు అందిస్తూ ఎక్కడికి వెళ్లినా ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకుంటూ పలువురికి ఆదర్శవంతంగా నిలుస్తున్న ఏకైక విద్యా సంస్థ కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అని తెలియజేశారు. ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే మల్టీ విద్యను అభ్యసిస్తు స్కిల్ డెవలప్మెంట్ విభాగంలో పరిపూర్ణత సాధించాలంటే కే.ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ మార్గదర్శిని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ అడ్మిషన్ ఇంచార్జ్ డాక్టర్ షణ్ముఖ కుమార్ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక కేఎల్ డిమ్డ్ యూనివర్సిటీ జోనల్ హెడ్ బి. శివరామకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ హెచ్ఎస్ఆర్ మూర్తి ఆత్మకూరు రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎన్ వెంకటేశ్వర్లు రెడ్డి, ఏ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎం. సుబ్బారెడ్డి, డాక్టర్ బి ఎస్ ఆర్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు నాయుడు, ఎస్ ఎస్ వి జూనియర్ కళాశాల చైర్మన్ కె అశోక్ కుమార్, ఏ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ ప్రసాద్, నెల్లూరు జిల్లా మేనేజర్లు రాంబాబు, ఆర్కే శేఖర్ బాబు, టి. రజిత మరియు తదితరులు పాల్గొన్నారు.

# అతి తక్కువ ధరలకే జన ఔషధీ కేంద్రం

**- అత్యంత నాణ్యమైన ఔషధాలు**



**కౌతాళం** జన కేంద్రాలలో మందులు కొని ప్రజలు డబ్బులు ఆదా చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి భారతీయ జనవసిది కేంద్రాలను ఏర్పాటు చేశారని ఒకరి కోసం అందరం అందరూ కోసం ఒకరు అన్న నినాదంతో సాగుతున్న ఔషధీ కేంద్రాలను మందులు కొనుక్కోవాలని వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు దాట్ల కృష్ణంరాజు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుధవారం వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకులో ఏర్పాటుచేసిన జన ఔషధీ కేంద్రం ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవంలో మండల నాయకులు ప్రహ్లాద చారి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు మారుతి మోహన్, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాగరాజు గౌడ్, విరా సేన రెడ్డి,మరియు వైసీపీ నాయకులు సుబ్బరాజు, గురు రెడ్డి ,చౌదరి బసవ , ఎ ఓ శేషాద్రి రావు,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి , ఏకంబి రెడ్డి,తిక్కయ్య, సమద్, రౌడుర్ సుధాకర్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ అతి తక్కువ ధరలు ప్రజలకు అందించే జన ఔషధీ కేంద్రాలలో మందులు కొని డబ్బులు అదే చేసుకోవాలని ప్రజలకు సూచించాలని మండలంలో గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరియు ఆర్ఎంపీ డాక్టర్లు ప్రజలకు సమాచారాన్ని అందించాలని కోరారు.

# టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ అభ్యర్థి రమణారెడ్డి



**నెల్లూరు** తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సీ రమణారెడ్డి తెలుగుదేశంపార్టీలో చేరారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ఆయన హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు మాజీ మంత్రి నారాయణతో కలిసి రమణారెడ్డి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తన అభిప్రాయాన్ని తెలియజేసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన ఎమ్మెల్సీ రమణారెడ్డికి చంద్రబాబు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో కీలకంగా పావులు కదుపుతోన్న మాజీ మంత్రి నారాయణను చంద్రబాబు అభినందించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సీ రమణారెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల్లో టీడీపీ మరింత బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పసుపు జెండా ఎగురవేసి నారా చంద్రబాబునాయుడిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేయడమే తన లక్ష్యమని అందుకోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. త్వరలో మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే పార్టీలో చేరిన రమణారెడ్డిని అధినేత చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణ అభినందించారు. ఎల్సీ రమణారెడ్డి టీడీపీలో చేరడంతో ఆయన అభిమానులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# 6న అమీనాబాద్ గ్రామంలో సుంకలమ్మ దేవర ఉత్సవాలు



**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని గల అమీనాబాద్ గ్రామం నందు 6వ తేదీన సుంకలమ్మ అవ్వ దేవర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు,ప్రజలు తెలియజేశారు.5వ తేదీన గ్రామంలోని వెలసిన సుంకులమ్మ దేవతకు ప్రత్యేక పూజలను నిర్వహించి 6వ తేదీన దేవర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ దేవర ఉత్సవాలకు పలువురు రాజకీయ నాయకులు వస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. దేవర ఉత్సవాలు ప్రారంభం అవ్వడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# సమన్వయ కర్త గొడ్డేటి మాధవి స్థానంలో రేగం మత్స్యలింగం నియామకం



**అరకులోయ** అరకు పార్లమెంట్ నియోజక వర్గంలో అసెంబ్లీ సమన్వయ కర్త గా గొడ్డేటి మాధవి సమన్వయకర్త రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నియమించారు అదే సమయంలో మాధవి నాన్ లోకల్ అని నియోజక వర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు కొంత మంది నియోజక వర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న నాయకులు ఉత్తరాంధ్ర ఇంచార్జి వై వి సుబ్బారెడ్డి నీ కలసి మాధవి నాన్ లోకల్ అని తెలిపారు నియోజక వర్గంకు చెందిన నాయకులకు సమన్వయ కర్త నియమిస్తే అందరు కలసి కట్టుగా పార్టీ లో పని చేస్తామని సుబ్బారెడ్డి కి తెలిపారు సుబ్బారెడ్డి అధిష్టానం దృష్టికి తెలిపారు అధిష్టానం కసరత్తు మొదలు పెట్టి అరకు నియోజక వర్గం హుకుంపేట జెడ్పీటీసీ రేగం మత్యలింగం ను సమన్వయ కర్తగా నియమితులయ్యారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కు స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు మత్యలింగం కృత్షతలు తెలిపారు

## హైదరాబాద్ ట్రాఫిక్‌పై స్పెషల్ ఫోకస్

హైదరాబాద్ ట్రాఫిక్‌పై స్పెషల్ ఫోకస్ సమయాల్లో (పీక్ అవర్స్‌లో) లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తించే పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ విధులకు వినియోగించు కోవాలన్నారు.

### రహదారులు, జంక్షన్ల విస్తరణపై సర్కార్ ఫోకస్

జీహెచ్ఎంసీలో ఇప్పుడున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల స్థాయిని అప్ గ్రేడ్ చేయాలని.. సరిపడే సంఖ్యలో సిబ్బంది ఉండేలా స్టేషన్లను పునర్ వ్యవస్థీకరించాలని రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిటీలో రహదారులు, జంక్షన్ల విస్తరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఎల్బీ నగర్ జంక్షన్ తరహాలో సబ్ వే, అండర్ పాస్, సర్ఫేస్ వే నిర్మాణాలు చేపట్టే అవకాశాలను సైతం పరిశీలించాలని రేవంత్ సూచించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో అన్ని జంక్షన్లు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కేవలం ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ మీద ఆధారపడుతున్నాం. ట్రాఫిక్ సిబ్బంది అక్కడ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సిటీలో పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. అందుకు అవసరమైన ప్రత్యేక పార్కింగ్ పాలసీని రూపొందించాలని అధికారులకు రేవంత్ కీలక సూచనలు చేశారు.

## దేశాభివృద్ధికి ఆ నాలుగు అంశాలే కీలకం

ముర్ము అన్నారు. లక్షలాది గిరిజన కుటుంబాలకు ఇప్పుడిప్పుడే పైప్‌లైన్ల ద్వారా మంచినీటిని అందిస్తోన్నామని చెప్పారు. గిరిజన గ్రామాలకు 4జీ ఇంటర్నెట్ కనెక్టివిటీని తీసుకొస్తోన్నామని పేర్కొన్నారు. దేశ ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తోన్న అనేక జాతీయ ప్రయోజనాలకు వాస్తవ రూపాన్ని కల్పించామని ద్రౌపది ముర్ము చెప్పారు. 500 సంవత్సరాలుగా ఎదురు చూస్తోన్న రామ మందిర నిర్మాణాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చామని అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా జమ్మూ కాశ్మీర్‌కు స్వేచ్ఛను ప్రసాదించామని పేర్కొన్నారు.పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని, దీని ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించామని రాష్ట్రపతి చెప్పారు. ఈశాన్య ప్రాంతానికి రికార్డు స్థాయిలో పర్యాటకులు చేరుకుంటోన్నారని, దీనికి కారణం- తాము అనుసరిస్తోన్న పర్యాటక విధానాలేనని వ్యాఖ్యానించారు. దేశ సరిహద్దుల్లో పహారా కాస్తోన్న సైన్యానికి అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన యుద్ధ పరికరాలను అందజేశామని, ఫలితంగా చొరబాట్లు తగ్గాయని రాష్ట్రపతి చెప్పారు. ఉగ్రవాదాన్ని అణచి వేశామని పేర్కొన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలను సమూలంగా తుడిచివేయడం వల్ల దేశంలో అవాంఛనీయ సంఘటనలు, మావోయిస్టుల హింసాత్మక దాడులు భారీగా తగ్గాయని అన్నారు.యువత, మహిళలు, రైతులు, పేదలు అనే నాలుగు బలమైన స్తంభాలపై సమగ్ర దేశాభివృద్ధిని సాధిస్తోన్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ నాలుగూ మూల స్తంభాలుగా మారాయని, వాటిమీదే దేశ నిర్మాణం ఆధాపడి ఉందని చెప్పారు.

## ఏపీ స్కూళ్లలో ఐబీ సిలబస్

ఐబీతో ఏకీకృతం చేయడం సంతృప్తినిచ్చే కార్యక్రమమన్నారు. నాణ్యమైన విద్యను భవిష్యత్తు తరాలకు అందించడం అన్నది చాలా ముఖ్యమన్నారు. భవిష్యత్తు తరాలు మంచి ఉద్యోగాలు సాధించాలన్నా, భవిష్యత్ ప్రపంచంలో నెంబర్‌వన్‌గా నిలవాలన్నా భారత్ లాంటి దేశాల్లో నాణ్యమైన విద్య అవసరమన్నారు. ఇప్పుడున్న విద్యావిధానాలను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందని, పాశ్చాత్య ప్రపంచంతో పోల్చిచూస్తే సాంకేతికత, పార్శ్యప్రణాళిక తదితర అంశాల్లో అప్‌గ్రేడ్ చేయాల్సి ఉందని జగన్ తెలిపారు. సమస్యా పూరణ సామర్థ్యం, ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ మోడల్‌లో ఎడ్యుకేషన్ నాలెడ్జ్‌ని వినియోగం వంటివి చాలా కీలకమన్నారు.. ఐబీ ద్వారా ఇది సాధ్యమని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఐబీతో ప్రయాణంలో భాగంగా ముందు టీచర్లకు, సిబ్బందికి కెపాసిటీని పెంచేలా శిక్షణ కార్యక్రమాలు రానున్న విద్యాసంవత్సరంలో అమలవుతాయన్నారు. సంపన్నులకు మాత్రమే అందే ఐబీ విద్య అన్న పరిస్థితి ఇప్పుడు మారుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఒక్కో తరగతిలో ఐబీ బోధన మొదలవుతుందని, పదేళ్లలో 2035నాటికి పదోతరగతి, 2037 నాటికి పన్నెండు తరగతిలో ఐబీ బోధన మొదలవుతుందన్నారు.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

కోట్లకుపైగా పెట్టుబడుల ప్రతిపాదనలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇంధన రంగంలో రూ.22,302 కోట్ల పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా 5,300 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయంటున్నారు. 3350 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ కు ఆమోదం తెలిపారు. దాదాపు రూ.12,065 కోట్ల పెట్టుబడితో జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనున్నారు. ఆగ్నాగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టును ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 4 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది.. ఇక, ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1350 కోట్లు పెట్టుబడి ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది.

## ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్

వర్గాలు తెలిపాయి. హేమంత్ సోరెన్ ఈడీ అధికారాల అదుపులో ఉన్నట్లు రాజ్యసభ ఎంపీ మహువా మజీ ధ్రువీకరించారు. అయితే, జార?ండ్ తదుపరి ముఖ్యమంత్రిగా సీనియర్ సభ్యుడు చంపై సోరెన్‌ను జేఎంఎం సభ్యులంతా కలిసి ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్‌ను కలిశారు జేఎంఎం ఎమ్మెల్యేలు. మొదట హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్‌ను ముఖ్యమంత్రిగా చేస్తారని అంతా అనుకున్నప్పటికీ ఆమె ఎమ్మెల్యే కాకపోవడం, రాజకీయ అనుభవం లేకపోవడంతో వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జేఎంఎం ఎమ్మెల్యేలంతా సీనియర్ సభ్యుడైన చంపై సోరెన్ తదుపరి ముఖ్యమంత్రిగా ఉండాలని నిర్ణయించారు. ఇందుకు హేమంత్ సోరెన్ ఆమోదం లభించడంతో చంపాయి సోరెన్ జార?ండ్ ముఖ్యమంత్రి కానున్నారు. 81 స్థానాలున్న అసెంబ్లీలో 43 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.

## కుళ్లు, కడుపునొప్పి మాకేం లేదు

యదార్థం చెబితే, శాపనార్థాలు అని మాట్లాదారు తప్ప నోటిఫికేషన్ల గురించి చెప్పలేదు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలే అని రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించారు. రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు బంధు పెంపు, రూ.500 లకు సిలిండర్, రూ.4 వేల నెలవారీ పింఛను, మహాలక్ష్మి ద్వారా రూ.2,500, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుద్యోగ భృతి వంటి అమలు కానీ హామీల లిస్ట్ లో నేడు జాబ్ క్యాలెండర్ కూడా చేరింది. అసలు ఉద్యోగాల గురించి, నిరుద్యోగుల బాధల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఎక్కడిది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసింది 10 వేల ఉద్యోగాలు మాత్రమే కాదా? అపుడు నిరుద్యోగ యువతను మోసం చేసింది చాలక ఇపుడు మరో సారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నది ఎవరు?

### రేవంత్ మాట్లాడినదంతా డొల్ల

ఉద్యోగ నియామకాల్లో మా ప్రభుత్వం రికార్డు సృష్టించింది. తొమ్మిదిన్నర ఏళ్లలో లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీ చేయగా, మరో 40 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉన్నది వాస్తవం కాదా.? కేసీఆర్ ప్రభుత్వం మీద ఉద్యోగాల భర్తీకి సంబంధించి రేవంత్ మాట్లాడినదంతా వట్టి డొల్ల అని నేటి కార్యక్రమం రుజువు చేసింది. 2 లక్షల ఉద్యోగాల భర్తీకి మీరు చేసిన వాగ్దానాన్ని నిలుపుకుంటే స్వాగతిస్తాం. సీఎం హోదాలో తప్పుడు మాటలు చెప్పి నిరుద్యోగులను రెచ్చగొట్టవద్దు. రోజూ అబద్దాలు మాట్లాడే రేవంత్ కు కనీసం కాంగ్రెస్ అధిష్టానం అయినా గడ్డి పెట్టాలని కోరుతున్నా" అని హరీశ్ రావు ఎక్స్ లో ఓ పోస్టు చేశారు.

## ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీ

ఎల్బీ స్టేడియంలో బుధవారం (జనవరి 31) ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలో ఉద్యోగాల భర్తీ చేపడతామని పేర్కొన్నారు. త్వరలో 15,000 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ పాలనపై ఘాటు విమర్శలు చేశారు. 'ఇవాళ మీ ముఖాల్లో నవ్వులు చూసి, ఫాం హౌస్‌లో ఉన్నవాళ్లు కుళ్లుకోనివ్వండి. పేదలకు ఉద్యోగాలు ఇస్తే ఎంత సంతోషంగా ఉంటుందో ఇవాళ చూస్తున్నాం' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సమస్యను పరిష్కరించామని ఆయన చెప్పుకొచ్చారు. ఆరోగ్య తెలంగాణను నిర్మించడంలో వారిదే కీలక పాత్ర అని కొనియాడారు. 'తెలంగాణ కోసం పోరాడిన యువత గురించి కేసీఆర్ ఆలోచించలేదు గానీ నిజామాబాద్‌లో ఆయన కుమార్తె కవితను ప్రజలు ఓడిస్తే వెంటనే ఎమ్మెల్సీ ఉద్యోగం (పదవి) ఇచ్చారు. గత ప్రభుత్వం వాళ్ల కుటుంబసభ్యుల గురించి మాత్రమే ఆలోచించింది. గడిచిన పదేళ్లలో తెలంగాణ యువత ఆకాంక్షలు నెరవేరలేదు. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టి వేధించింది' అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థుల త్యాగాల మీదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనలో భాగంగా కొత్త ఛైర్మన్, సభ్యులను నియమించామని, ఏడాది లోగా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## మసీదులో ఘంటా నాదం

పూర్తి ఏర్పాట్లను చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు వారణాసి కోర్టు అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. ఆదేశాలు వెలువడినప్పటి నుంచీ ఏడు రోజుల్లో ఈ ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేయాలంటూ కోర్టు సూచించినట్లు హిందువుల తరఫు న్యాయవాదులు విష్ణుకుమార్ జైన్, సుభాష్ నందన్ చతుర్వేది తెలిపారు. ఏ ఒక్కరికో పరిమితం కాదని, హిందువులందరూ పూజల్లో పాల్గొనవచ్చని కోర్టు ఆదేశించినట్లు చెప్పారు. జ్ఞాన్‌వాపి మసీదులో శివాలయం ఉందంటూ హిందూ సంఘాలు ముందు నుంచీ చెబుతూ వస్తోన్న విషయం తెలిసిందే. ఈ మేరకు కొందరు హిందూ సంఘాల ప్రతినిధులు మసీదులో పూజలు చేయడానికీ ప్రయత్నించారు గతంలో. జ్ఞాన్‌వాపి మసీదులో శివాలయం ఉండేదని, దాన్ని నేలమట్టం చేశారనేది హిందూ ధార్మిక సంఘాల వాదన. దీనికి సంబంధించిన పలు సాక్ష్యాధారాలను వారు అప్పట్లో న్యాయస్థానానికి సమర్పించారు. ఈ మసీదులో ప్రాచీన శివలింగం, నంది, కోనేరు కూడా ఉన్నాయని వారు వివరించారు. అక్కడ పూజలను నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలనీ అభ్యర్థించారు. ఈ మేరకు వారు దాఖలు చేసిన పిటీషన్‌ను ఇదివరకు వారణాశి జిల్లా న్యాయస్థానం సింగిల్ బెంచ్ జడ్జి విచారణ చేపట్టింది.దీనికి కౌంటర్‌గా అంజుమన్ ఇంతెజామియా మసీద్ మేనేజ్‌మెంట్ కమిటీ, సున్నీవక్ఫ్ బోర్డ్ 2021 ఏప్రిల్ 8వ తేదీన వేర్వేరుగా పిటీషన్ దాఖలు చేశాయి. హిందూ ధార్మిక సంఘాల తరఫున విష్ణు శంకర్ జైన్, అంజుమన్ కమిటీ తరఫున సీనియర్ అడ్వొకేట్ మిరాకుద్దీన్ సిద్ధిఖీ తమ వాదనలను వినిపించారు. మసీదు కాంప్లెక్స్‌లో సంస్కృత శ్లోకాలు, పాత జ్యోతిర్లింగం, హిందూ కళాఖండాలు వంటివి ఉన్నాయని జైన్ వాదించారు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను ఆయన న్యాయస్థానానికి సమర్పించారు. అలాగే- ఉత్తరం వైపున కొన్ని ఆలయ స్తంభాల నిర్మాణం మధ్యలో ఆగిపోయినట్లు కూడా ఉందని పేర్కొన్నారు. శివాలయం ఉందా? లేదా? అనేది నిర్ధారించడానికి ఆర్కియాలాజికల్ విభాగంతో సర్వే జరిపించాలంటూ ఆదేశించారు. దీన్ని అంజుమన్ కమిటీ వ్యతిరేకించింది. అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేసింది. మసీదులో శివాలయం ఉందా? లేదా? అనే విషయాన్ని నిర్ధారించేలా పురావస్తు శాఖ సర్వే నిలిపివేయాలంటూ అంజుమన్ కమిటీ పిటీషన్ దాఖలు వేసింది. ఆయా పిటీషన్లన్నింటి పైనా అలహాబాద్ హైకోర్టు విచారణ జరిపింది. అంజుమన్ కమిటీ, సున్నీ వక్ఫ్ బోర్డ్ దాఖలు చేసిన పిటీషన్లను కొట్టివేసింది. ప్రార్థనా స్థలాల చట్టం 1991 ఆధారంగా ఈ పిటీషన్లను తోసిపుచ్చింది. మసీదులో ఆర్కియలాజికల్ సర్వే నిర్వహణ, ఆలయ పునర్నిర్మాణ పనులకు అంగీకారం తెలిపింది.

## నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు

పెండింగ్‌లో ఉన్న నంది అవార్డులను వచ్చే ఏడాది నుంచి ఇస్తామని సీఎం చెప్పారు. ఏటా 'గద్దర్ జయంతి' అయిన జనవరి 31న ఈ పురస్కారాలు అందజేస్తామని గద్దర్ అభిమానుల కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు. 'ఇకపై తెలంగాణ రాష్ట్రంలో కవులకు, కళాకారులకు, సినీ ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇచ్చుకునే అవార్డులకు గద్దర్ అవార్డులు అని పేరు పెట్టి గద్దరన్నను గౌరవించుకుందాం. ఈ వేదిక మీద నుంచి చెప్తున్నా. ఇదే శాసనం. ఇదే జీవో. నా మాటే జీవో' అని రేవంత్ రెడ్డి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత నుంచి పదేళ్లుగా ఈ అవార్డులు ఇవ్వడంలేదు. పెండింగ్‌లో ఉన్న ఈ అవార్డులను ఇవ్వాలని సినీ ప్రముఖులు ఎంతో కాలంగా కోరుతున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో బుధవారం (జనవరి 31) సాయంత్రం గద్దర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం, జూపల్లి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'గద్దర్' పేరుతో ఇచ్చే అవార్డుల గురించి ప్రకటన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి 'గద్దర్ అవార్డుల' గురించి ప్రకటన చేయగానే.. సభా వేదికపై ఉన్న పలువురు ప్రముఖులు, గద్దర్ కుమార్తె, గద్దర్ అభిమానులు ఆయన వద్దకు వచ్చి 'గొప్ప నిర్ణయం సార్' అంటూ అభినందనలు తెలిపారు. అనంతరం ప్రసంగం కొనసాగించిన రేవంత్ రెడ్డి 'మా తెలంగాణ లెజెండ్, బ్రాండ్ అంబాసిడర్ గద్దర్ పేరు మీద ఎవరికి పురస్కారం వచ్చినా మీకొక గొప్ప అవకాశం. అందువల్ల ఈ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా ఆమోదం తెలపండి' అని సినీ కళాకారులకు విజ్ఞప్తి చేశారు. ఆ రకంగా గద్దర్‌ను తరాలుగా గుర్తుంచుకునే అవకాశం కలుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గద్దర్ జయంతి, వర్ధంతిలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకొని జీవో జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా గద్దర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను తరచూ లోతుకుంటలోని గద్దర్ నివాసానికి వెళ్లేవాడినని చెప్పారు.

## విద్యుత్ తీగలు తగిలి నవవరుడు మృతి

**చిత్తూరు** చిత్తూరు జిల్లా, పుంగనూరు, సోమల మండలం, యానాదివాడకు చెందిన గంగాధర్ విద్యుత్ తీగల తగిలి మృతి చెందడంతో వాడలో విషాదఛాయలు అలుముకున్నాయి. దేవలకుప్పం అటవీ ప్రాంతంలో గొర్రెల కాసేందుకు ముగ్గురు యువకులు వెళ్ళారు. కొన్ని గొర్రెలు కనబడకపోవడంతో తిరిగి అడవిలోకి యువకులు వెళ్ళి వెతికారు. అడవి పందులు, వన్యప్రాణులు, పొలాలను నాశనం చేస్తున్న నేపథ్యంలో రైతులు విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. యువకులు చూసుకోకుండా కరెంట్ తీగలు తగలడంతో గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇరువురికి తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సదుం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు. మూడు నెలల క్రితం వివాహం చేసుకున్న గంగాధర్ విగతజీవిగా కనపడడం ఆసుపత్రి వద్ద కుటుంబసభ్యులు, గ్రామస్తులు రోదిస్తున్నారు.

## ధార్మిక సదస్సుకు టీటీడీ ఏర్పాట్లు

- తిరుమలలో ధార్మిక సదస్సు... 3 రోజుల పాటు జరగనున్న సదస్సు
- దేశంలో ప్రముఖ పీఠాధిపతులు, స్వామిజీలకు ఆహ్వానం
- ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఛైర్మన్ భూమన్ కరుణాకర్ రెడ్డి

**తిరుమల** తిరుమలలో ఫిబ్రవరి 3, 4, 5 వ తేదీల్లో టీటీడీ నిర్వహిస్తున్న వేద సదస్సు ఏర్పాట్లను టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పరిశీలించారు. సనాతన హిందూ ధర్మాన్ని మారుమూల ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలనే లక్ష్యం తో అనేక కార్యక్రమాలు టీటీడీ నిర్వహిస్తుంది. మూడు రోజుల పాటు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్నటువంటి ఆస్థాన మండపంలో జరగనుంది.

ఈ ఆధ్యాత్మిక, ధార్మిక వేద సద్సస్సు కు దేశ వ్యాప్తంగా 57 మంది పీఠాధిపతులు, స్వామిజీలు హాజరుకానున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో భవిష్యత్ లో తీసుకోవాల్సిన చర్యలు, వారి సలహాలు, సూచనలతో ధర్మ ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు.

## ముద్దనూరు టౌన్‌లో వైసిపి, టిడిపి కార్యకర్తల పరస్పర దాడులు

**కడప** ముద్దనూరు లో వైకాపా, టీడీపీ నేతలు, కార్యకర్తలు దాడులు చేసుకున్నారు. ఒకరిపై ఒకరు కుర్చీలు, రాళ్లతో దాడి చేసుకున్నారు. రెండు రోజుల క్రితం వైసీపీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమీప బంధువు శశిధర్ రెడ్డి టిడిపిలో చేరడం వివాదానికి దారి తీసింది.

తిరిగి ఆయనను సొంతగూటికి చేర్చుకునే ప్రయత్నంలో వైకాపా నేతలు చర్చలు జరుపుతున్నారు. విషయం తెలుసుకుని శశిధర్ రెడ్డి ఇంటి దగ్గరికి టిడిపి కార్యకర్తలు చేరుకున్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది.

## ఫిలిం నగర్‌లో ఘర్షణ

**హైదరాబాద్** ఫిలింనగర్ లో పట్టపగలే దౌర్జన్యం జరిగింది. ఫిలిం నగర్ లోని హైద్రాబాద్ వైన్ మార్ట్ భవనంపై లీజు దారులకు, యజమానులకు మధ్య ఆరేళ్లుగా వివిధ కోర్టుల్లో వివాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కోర్టుఉత్తర్వులు ఉల్లంఘించి 30 మందితో వచ్చి లీజుకు ఉన్న వ్యక్తుల మీద దాడి చేసారు. సీసీ కెమెరాలు ధ్వంసం చేసారు. కౌంటర్లో నగదు..డీవీఆర్ లు చోరీ చేసారు. కర్రలు రాడ్లతో బోర్డులు ధ్వంసం చేసారు.బాధితుడుసురేష్ రెడ్డి ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీసులు రామ కృష్ణ చౌదరి అనే వ్యక్తితో పాటు పలువురి మీద ఐపిసీ 448, 427, 380, 506 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.

## స్కూల్ వ్యాన్ తప్పించబోయి స్కూటరిస్టు మృతి

**అన్నమయ్య** రాజంపేటలో స్కూల్ వ్యాన్ తప్పించబోయి స్కూటరిస్టు మృతి చెందాడు. మృతుడు కర్నూలు జిల్లా పత్తికొండకు చెందిన వ్యక్తి చిన్నగా గుర్తించారు.వివరాల్లోకి వెళితే అన్నమయ్య జిల్లా పట్టణంలోని శివాలయం సమీపంలో ఉదయం కర్నూలు జిల్లా పత్తికొండ కు చెందిన చిన్నా అనే వ్యక్తి స్కూటర్ పై వెళ్తూ పట్టణంలోని ఓ కళాశాలకు చెందిన వాహనాన్ని ఓవర్ టైక్ చేసి స్కూల్ వ్యాన్ ముందు పక్క స్కూటర్ స్కిడ్ అయి పడిపోవడంతో చిన్న అనే వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బంధువులు, తోటి కూలీలు అక్కడికి చేరుకోవడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జరిగిన ప్రమాదం పై దర్యాప్తు చేస్తూ, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చిన్నారిపై వీది కుక్క దాడి

**మేడ్చల్** హైదరాబాద్ నగరంలో మరోసారి వీధికుక్కలు రెచ్చిపోయాయి. పీర్జాదిగూడలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారిపై ఓ వీధికుక్క దాడి చేసింది. ఒక్కసారిగా దూసుకొచ్చి చిన్నారిని గాయపరచి లాక్కెళ్లేందుకు ప్రయత్నించింది. అక్కడున్న మహిళలు వెంటనే స్పందించడంతో కుక్క ఆ పాపను వదిలేసి పారిపోయింది. కుక్క దాడిలో చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి.

## పట్టు బిగిస్తున్న కాంగ్రెస్

**కరీంనగర్ :** కరీంనగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పట్టు బిగిస్తోంది. పదేళ్లు అధికారానికి దూరంగా ఉండడమే కాకుండా స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గత ప్రభుత్వంలో మంత్రిగా ఉండి.. ఆ పార్టీ నేతల ఆగడాలకు, దౌర్జన్యాలకు, కబ్జాలకు అండగా నిలిచారు. కనుసైగతో పోలీసులను శాసింశారు. మంత్రి అండతో కార్పొరేటర్ల నుంచి చోటామోటా లీడర్ల వరకు రెచ్చిపోయారు. సామాన్యులను ఆస్తులను బలవంతంగా దోచుకున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు వివాదాలు సృష్టించి సెటిల్‌మెంట్ పేరుతో దందాలు చేశారు. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు తారు మారు కావడంతో సీన్ రివర్స్ అయింది.ఇన్నాళ్లూ మంత్రి ఎంత చెబితే అంత అనే పోలీస్ అధికారులు ఇక్కడ పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేస్తున్నాడని సీపీ సుబ్బారాయుడుపై ఈసీ వేటు వేసింది. దీంతో అభిషేక్ మహంతి సీపీగా బాధ్యతలు చేపట్టారు. ఆయన రాకతో సీన్ మొత్తం మారిపోయింది. గంగుల మంత్రిగా ఉన్న సమయంలో కబ్జాలు, దౌర్జన్యాలు, ఆక్రమణలకు పాల్పడిన బీఆర్ఎస్ నేతల భరతం పడుతున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో బీఆర్ఎస్ బాధితులు హైదరాబాద్ ప్రజాభవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. రాష్ట్రస్థాయి అధికారులు ఫిర్యాదులను కరీంనగర్ సీపీకి పంపిస్తున్నారు. దీంతో రంగంలోకి దిగిన అభిషేక్ మహంతి బీఆర్ఎస్ నేతల వేట సాగిస్తున్నారు. కబ్జా నేతల కోసం ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేసి మరీ ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ప్రత్యేక దర్యాప్తు చేపట్టి ఆధారాలు సేకరిస్తున్నారు. అక్రమాలను ధ్రువీకరించుకున్నాక కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు కార్పొరేటర్లను, పలువురు నేతలను అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ జంగిలి సాగర్‌పై కరీంనగర్ పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. ఐదు క్రిమిలన్ కేసుల్లో నిందితుడిగా ఉండడంతో రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. ఓ రిటైర్డ్ టీచర్ భూమి సేఫ్‌గా ఉంటాలంటే రూ.40 లక్షలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వలేదని ఆ స్థలం గుండా రోడ్డు వేయించాడు. దీంతో యజమాని రాజీకి రాక తప్పలేదు. ఈ క్రమంలో సదరు టీచర్ రూ.10 లక్షలు ముట్టజెప్పాడు. అందులో రూ.2 లక్షలు అతని కూతురు ఖాతాకు బాధితుడు బదిలీ చేశాడు. రూ.8 లక్షలు నేరుగా ఇచ్చాడు. ఈమేరకు బాధితుడు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సాగర్ డబ్బులు డిమాండ్ చేసిన వీడియో కూడా పోలీసులకు అందించాడు. ఈ క్రమంలో సాగర్‌ను కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేయగా కోర్టు అతడికి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపింది. సాగర్‌పై ఇప్పటికే ఐదు క్రిమినల్ కేసులు నమోదు కావడంతో అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని పోలీసు అధికారులు నిర్ణయించారు. జంగిలి సాగర్‌పై క్రైం నంబర్ 515/2011లో సెక్షన్ 447, 186 తీ/లి 34 ఐపీసీ, క్రైం నంబర్ 90/2022లో సెక్షన్ 427, 290, 324 తీ/లి 34 ఎఖఅ, 0 0 164/2023 5 147, 148, 452, 427 తీ/లి 149 ఎఖఅ, 30 సెక?షన్ 31/2024, 5 447, 427, 386, 506 ఎఖఅ, సెక?షన్ 35/2024, శీ5 386, 506 ఎఖఅ కేసు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు. పోలీస్ మాన్యువల్ నంబర్ 600-1 ప్రకారం రౌడీ షీట్ ఓపెన్ చేశామని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు తెలిపారు.

## సింగిల్ పైసా కూడా తీసుకోని సానియా

**హైదరాబాద్ :** భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్ విడాకుల గురించి గత ఏడాదిన్నరగా వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ ఇద్దరూ విడిపోయారు. షోయబ్ మాలిక్ మళ్లీ పెళ్లి కూడా చేసుకున్నాడు. షోయబ్ పాకిస్థాన్ నటి సనా జావేద్‌ను వివాహం చేసుకున్నాడు. షోయబ్ స్వయంగా ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలు పోస్ట్ చేసి రెండో పెళ్లి గురించి సమాచారం ఇచ్చాడు. షోయబ్ రెండో పెళ్లికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు.సానియా మీర్జా షోయబ్ మాలిక్‌ను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆమె చాలా విమర్శలను ఎదుర్కొంది. ఇద్దరూ 2010లో పెళ్లి చేసుకున్నారు.

ఈ నిర్ణయంపై కొందరు సానియాను ట్రోల్ చేశారు. కానీ అవేమీ లెక్క చేయకుండా షోయబ్‌ను సానియా పెళ్లి చేసుకుంది. పెళ్లయ్యాక మొదట కొన్ని సంవత్సరాలు సంతోషంగానే గడిపారు. ఆతర్వాత వీరి మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. పెళ్లయిన 10-12 ఏళ్ల తర్వాత ఇద్దరూ విడిపోయారు.ఇదిలా ఉంటే సానియా మీర్జా షోయబ్ మాలిక్ తో విడాకుల తీసుకున్న తర్వాత భరణంగా ఎంత తీసుకుంది అన్నదని పై సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతుంది. భార్యాభర్తలు విడాకులు తీసుకున్న తర్వాత భార్య మాజీ భర్త దగ్గర నుంచి ఎంతోకొంత భరణంగా తీసుకోవడం సహజంగా జరుగుతూనే ఉంటుంది. అయితే సానియా షోయబ్ దగ్గర నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదట. షోయబ్ నుంచి ఒక్క రూపాయి కూడా తనకు అక్కర్లేదని తేల్చి చెప్పిందట సానియా. ఒక్క పైసా కూడా ఆశించకుండా విడాకుల పై సైన్ చేసిందట. ఈ వార్త పై నెటిజన్స్ సానియాను మెచ్చుకుంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## బడ్జెట్‌కు వేళయోరా...

**న్యూఢిల్లీ :** ఆఖరి దఫా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వచ్చే పార్లమెంట్ సమావేశాల నాటికి కొత్త సభ్యులు, కొత్త ప్రభుత్వ కొత్త మంత్రిమండలి కొలువు దీరి ఉంటుంది. అందుకే ఫిబ్రవరి 9 వరకు జరిగే ఈ సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందులోనూ ఈ సమావేశాల్లోనే బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టబోతున్నారు. అయితే ఇది పూర్తి స్థాయి బడ్జెట్ కాదు. ఉదయం 11 గంటలకు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం తన ఆఖరి తాత్కాలిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటిన పెట్టనుంది. పెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాబట్టి ఈసారికి ఆర్థిక సర్వే సభ ముందు ఉంచడం లేదని కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. దీంతో గురువారం నేరుగా 2024-25 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభ ముందు ఉంచబోతున్నారు. ఎన్నికల ముందు జరిగే సమావేశాలు కాబట్టి వ్యూహ ప్రతివ్యూహాలతో అధికార ప్రతిపక్షాలు సిద్ధమయ్యాయి. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు, వివిధ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని విపక్షాలు సిద్ధమయ్యాయి. విపక్షాలపై పెడుతున్న కేసులు, జరుగుతున్న ఈడీ, సీబీఐ దాడులు ఇలా వాటన్నింటిపై నిలదీయాలని రెడీ అవుతున్నాయి. దీనిపై ఎక్కువ చర్చించేలా చేయాలని చూస్తున్నాయి. అదే టైంలో తాము చేసిన అభివృద్ధి పనులు, ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలపై ఎక్కువ చర్చ జరగాలని అధికార పార్టీ సంసిద్ధమైంది. పార్టీలు చేస్తున్న అవినీతి, వారి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అక్రమాలు ప్రజల ముందు ఉంచాలని చూస్తోంది. ప్రతి సమావేశానికి ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం ఆనవాయితీ. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్ష నేతలు పలు అంశాలను లేవనెత్తారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, వ్యవసాయ సంక్షోభం, జాతిపరంగా దెబ్బతిన్న మణిపూర్ పరిస్థితి వంటి అంశాలను ఈ సమావేశాల్లో లేవనెత్తుతామని కాంగ్రెస్ సీనియర్ నేత కె.సురేష్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నేతలు పార్లమెంటులో తాము లేవనెత్తాలనుకుంటున్న అంశాలను హైలైట్ చేశారు. ఫిబ్రవరి 9న ముగియనున్న 17వ లోక్‌సభ సమావేశాల ప్రధాన ఎజెండా రాష్ట్రపతి ప్రసంగం, మధ్యంతర బడ్జెట్ సమర్పణ, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన సమాధానం అని ప్రహ్లాద్ జోషి తెలిపారు. స్వల్పకాలిక సమావేశాల్లో ఏ అంశంపైనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. బడ్జెట్ సమావేశాలకు ప్రభుత్వానికి శాసనపరమైన ఎజెండా లేదని, రాష్ట్రపతి ప్రసంగం, ధన్యవాద తీర్మానంపై చర్చ, మధ్యంతర బడ్జెట్, జమ్ముకశ్మీర్ బడ్జెట్ సమర్పణపై ప్రధానంగా దృష్టి సారిస్తామని జోషి చెప్పారు. ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్, జనతాదళ్ యునైటెడ్ నేత రామ్ నాథ్ ఠాకూర్, తెలుగుదేశం పార్టీ నేత గల్లా జయదేవ్ తదితరులు ఈ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు. అసోంలో రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపై దాడి, దానిపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల అంశాన్ని లేవనెత్తానని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తరఫున హాజరైన కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు.ఎగువ సభలో కాంగ్రెస్ ఉపనేత తివారీ మాట్లాడుతూ దేశంలో అప్రకటిత నియంతృత్వం రాజ్యమేలుతోందన్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, రాష్ట్రీయ జనతాదళ్ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ వంటి ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపుల తర్వాత ఈ అంశాలను లేవనెత్తానని తివారీ చెప్పారు. ఈ సమావేశాల్లో చాలా మార్పులు చేశారు. జీరో అవర్, క్వశ్చన్ అవర్‌ను రద్దు చేశారు. మొదటి రోజు రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. తర్వాత సభ వాయిదా పడుతుంది. అనంతరం రెండో రోజు బడ్జెట్ ఉంటుంది కాబట్టి ఆరోజు కూడా వేరే కార్యకలాపాలకు ఆస్కారం ఉండదు. మూడో రోజు ఫిబ్రవరి 2న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చ జరుగుతుంది. రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూకశ్మీర్ బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశ పెట్టనున్నారు.



# రొమాంటిక్ కామెడీ సిరీస్‌గా మిస్ పర్ఫెక్ట్

బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ నటించిన వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ హీరోయిన్ గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీ రోల్ చేసింది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'మిస్ పర్ఫెక్ట్' స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో నేను రోహిత్ అనే క్యారెక్టర్‌లో అభిజిత్ నటిస్తున్నాడు. చాలా లేజీ పర్సన్ గా కనిపిస్తా. జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బు కోసం ఉద్యోగం చేస్తుంటాడు గానీ అదీ సీరియస్ గా తీసుకోడు. రోహిత్ కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయడం. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడు. నా రియల్ లైఫ్ లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్ ను చాలామందిని చూశాను. నా ఫ్రెండ్స్ కూడా అలాంటి వాళ్లు ఉన్నారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక, బయటకు వచ్చి బిజినెస్ తో రిస్క్ చేయలేక ఆ సంఘర్షణలో ఉండిపోతారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకుంటే అది 30-35 ఇయర్స్ లోనే చేయాలి. 40 దాటిన తర్వాత మీరు రిస్క్ చేయాలన్నా చేయలేరు. అప్పుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయి. 'మిస్ పర్ఫెక్ట్' అనేది రొమాంటిక్ కామెడీ సిరీస్. ఏదైనా కథ విన్నప్పుడు నేను చేయగలనా, నాకు సెట్ అవుతుందా అనేది ఆలోచిస్తా. మనకు నచ్చనివి చేసి రిలీజ్ చేయడం ఈజీ. కానీ ఆడియెన్స్ కు నచ్చదు. వాళ్లు ఏదో చేసేస్తే చూసే ట్రెండ్ ఇప్పుడు లేదు. మనకు సెట్ అయ్యే మూవీ, క్యారెక్టర్ చేస్తేనే ఆదరిస్తున్నారు. బయటి వాళ్లకు నేను బాగా సెలెక్టివ్ అనుకున్నా సరే వచ్చిన అవకాశాలన్నీ ఒప్పుకోవడం లేదు. ఫిలింమేకర్స్ గా, యాక్టర్స్ గా మేము ముందు ఆ కథను పూర్తిగా నమ్మాలి. కన్విక్షన్ తో రూపొందించాలి. బ్యాడ్ కంటెంట్ ను ఆడియెన్స్ ఇష్టపడే పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం లేదు. ఈ వెబ్ సిరీస్ మంచి రోమ్ కామ్, అయితే ఇందు లో ఫన్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఒక అపార్ట్ మెంట్ లో కొన్ని క్యారెక్టర్స్ మధ్య జరుగుతుంది. క్యారెక్టర్స్ మధ్య నవ్వించే డైలాగ్స్ ఉంటాయి. ప్లెజంట్ గా ఎంటర్ టైనింగ్ గా ఎపిసోడ్స్ వెళ్తుంటాయి. లావణ్య త్రిపాఠీ నటన అంటే నాకు ఇష్టం. తను మంచి కోస్టార్. ఆమెతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉండేది. మా మధ్య చాలా ఫన్నీ సీన్స్ ఉంటాయి. ఈ సీన్స్ చేసే క్రమంలో మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. నేను, తను దాదాపు ఒకే టైమ్ లో కెరీర్ స్టార్ట్ చేశాం. అయితే లావణ్య నాకంటే ఎక్కువ సినిమాల్లో నటించింది. నేను ఈ సిరీస్ చేయడం మా ఇంట్లో వాళ్లకు కూడా హ్యాపీనెస్ ఇచ్చింది. లావణ్య యాక్టింగ్ ను మా ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఇష్టపడతారని అన్నాడు.

## ఇళయరాజాకు మోహన్‌బాబు పరామర్శ



ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కుమార్తె, గాయని భవతరణి (47) ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. భవతరణి మృతి పట్ల సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు, ఇళయరాజా అభిమానులు ఆమెకు సంతాపం ప్రకటించారు. ఇక కూతురు పోయిందన్న బాధలో ఉన్న ఇళయరాజాను సినీ ప్రముఖులు కలిసి ఓదార్చుతున్నారు. తాజాగా టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు కూడా సతీసమేతంగా వెళ్లి ఇళయరాజాను పరామర్శించి ధైర్యం చెప్పారు. భవతారణి ఇక లేదు అనే వార్త వినగానే నా హృదయం ముక్కలైంది. కుమార్తె మరణంతో విషాదంలో మునిగిపోయిన ఇళయరాజాకు అతని కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ విషాద పరిస్థితులను తట్టుకునే శక్తిని ఇళయరాజాకు అతని కుటుంబానికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అంటూ మోహన్ బాబు రాసుకోచ్చాడు.

## శ్రీవారిని దర్శించుకున్న ధనుష్





కలియుగ దైవం తిరుమల శ్రీవారిని ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ దర్శించుకున్నారు. వీఐపీ నైవేద్య విరామ సమయంలో ధనుష్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు ధనుష్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక ధనుష్ నటించిన తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్. ఈ సినిమా సంక్రాంతి కానుకగా తమిళంలో విడుదలై మంచి విజయం అందుకుంది. ఇక తెలుగులో రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా విడుదల కాగా ఇక్కడ కూడా పాజిటివ్ టాక్‌తో మంచి వసూళ్లు రాబడుతుంది.

# జైహనుమాన్‌పై అప్పుడే అంచనాలు

### రాముడిగా మహేశ్..హనుమగా చిరు నెట్టింట వైరల్ అవుతున్న టాక్

సంక్రాంతి పర్వదినాన గుంటూరుకారం,నా సామిరంగ,సైంధవ్ వంటి మూడు పెద్ద చిత్రాలతో పోటీ పడుతూ థియేటర్లలోకి వచ్చిన హనుమాన్ ప్రపంచవ్యాప్తంగా ఎంతటి సంచలనం సృష్టించిందో, ఇంకా సృష్టిస్తుందో అందరికీ తెలిసిందే. చిన్న చిత్రంగా వచ్చిన హనుమాన్ సినిమా అంచనాలకు మించి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడంతో దీనికి సీక్వెల్‌గా రానున్న జై హనుమాన్ పై ఓ రేంజ్ లో అంచనాలు పెరిగాయి. ఈ క్రమంలో

ఈ సినిమాపై రోజుకో రకమైన వార్తలు వస్తు సినిమాపై వీపరీతమైన క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా 'రాముడికి హనుమంతుడిచ్చిన మాట ఏమిటి?' అన్న ఆసక్తికర సాయింట్ తో 'జై హనుమాన్'పై ఆసక్తి పెంచేసిన ప్రశాంత్ వర్మ.. ఆ సినిమాకు సంబంధించి ఒక్కొ అంశం ఓ రేంజ్‌లో ప్లాన్ చేస్తూ అంచనాలు ఆకాశానికి పెంచేస్తున్నారు.దీంతో జై హనుమాన్ సినిమాలో హనుమంతుడిగా, శ్రీరాముడిగా ఎవరెవరు నటిస్తారో అంటూ, ఫలానా వారు నటిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ నటులు ఈ పాత్రల్లో నటిస్తున్నారంటూ కూడా నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. ఓ పెద్ద స్టార్ హీరోనే జై హనుమాన్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తారని చెబుతూ వస్తున్న ప్రశాంత్ వర్మ.. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టగా అది సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. ప్రశాంత్ వర్మ ఓ మీడియాతో మాట్లాడుతూ రాముడిగా మహేశ్ బాబు, ఆంజనేయుడిగా చిరంజీవిని నటింపజేయాలని ఉందంటూ చెప్పడంతో ఇప్పుడు ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది. మనుమాన్ చిత్రాన్ని మించి ఈ జై హనుమాన్ ఉంటుందని ఈ సినిమా స్కేల్ పెద్దది కావడంతో చెప్పాల్సిన విషయాలు చాలానే ఉన్నాయని అందుకే చూడగానే భక్తి భావం కలిగించే సామర్థ్యం ఉన్న అగ్ర నటుడి కోసం చూస్తున్నానని, పలువురు బాలీవుడ్ నటులు హనుమాన్ పాత్ర కోపం ఆసక్తి చూపారని, అయితే, ఆన్ స్క్రీన్‌తో పాటు, ఆఫ్ స్క్రీన్‌లోనూ వారి ఇమేజ్ సరిపోవాలని తెలిపారు. ఆ జాబితాలో చిరంజీవి గారు కూడా ఉండొచ్చని..అన్నీ కుదిరితే చిరంజీవి గారే ఆ పాత్ర చేసే అవకాశం ఉండొచ్చని ఆయన స్పష్టం చేశారు. క్రమంలో ఇప్పటికే సోషల్ మీడియాలో చిరంజీవిని హనుమంతుడిగా, మహేశ్ బాబుని రాముడిగా ఊహిస్తూ రూపొందించిన చాలా ఫొటోలను, వీడియోలను, ఎడిట్స్ చాలా చూశామని, మేము కూడా వారి ఫొటోలను కొన్ని రూపాల్లో రీక్రియేట్ చేసి చూశామని మాకు మంచిగా అనిపించిందని తెలిపారు. ఇప్పటికే ఈ సినిమా పోస్ట్ ప్రోడక్షన్ కార్యక్రమాలు ప్రారంభించామని, స్క్రిప్ట్ కూడా రెడీ అయిందని జనవరి 22న అయోధ్య రామ మందిర ప్రారంభం రోజున షూటింగ్ లాంఛనంగా మొదలు పెట్టామని తెలిపారు. మహిళా ప్రాధాన్యం ఉన్న మూవీలో సమంత చేస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపారు. ఇదిలాఉండగా రాముడిగా మహేష్ బాబు, ఆంజనేయుడిగా చిరంజీవి అనే కాన్సెప్ట్ వినడానికి, మనం ఊహించుకోవడానికి అద్భుతంగా ఉన్నా అది తెర మీద ఎలా ఉంటుందో అంటూ నెటిజన్లు మిశ్రమంగా స్పందిస్తున్నారు.




# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్'




బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతుంది. అయితే ఈసారి థియేటర్‌లో కాదు నేరుగా ఓటీటీలో. భూమి ప్రధానపాత్రలో నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్' ఈ సినిమాకు పులకిత్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బాద్‌షా సొంత బ్యానర్ రెడ్ చిల్లీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై షారుక్‌ఖాన్, గౌరీఖాన్‌లు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 9 నుంచి ప్రీమియర్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి [illegible] దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. వసతి గృహాల్లో ఉండే అనాథ అమ్మాయిలు అత్యాచారానికి గురవుతుండగా.. ఈ మాఫియాను అక్కడున్న ఒక లోకల్ రౌడీ నడిపిస్తుంటాడు. అయితే ఈ మాఫియాను బయటపెట్టే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ వైశాలి (భూమి) పాత్రలో ఇందులో కనిపించనుంది. ఇక బాలికలు, మహిళలపై జరుగుతున్న నేరాలను వైశాలి ఎలా గుర్తించింది? ఆధారాలతో సహా వాటిని ఎలా బయటపెట్టింది. ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సవాళ్లు ఏంటి? అనేది తెలియా లంటే సినిమా చూడా ల్సిందే. పుల్కిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ మిశ్రా, ఆదిత్య శ్రీవాస్తవ, సాయి తమ్హాంకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# గేమ్‌ఛేంజర్ విడుదలపై అస్పష్టత

### చెర్రీ అభిమానుల్లో నిరాశ




రామ్ చరణ్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'సినిమాపై అభిమానులలో భారీగా అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో మొదలైనా, రిలీజ్ విషయంలో ఇంకా ఓ క్లారిటీ రావడం లేదు. ఈ మూవీ ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా? అని మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, వారి ఆశలు ఇప్పట్లో నెరవేరేలా కనిపించడం లేదు.కొద్ది వారాల క్రితం 'సలార్' సినిమా చూసేందుకు వచ్చిన నిర్మాత దిల్ రాజు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ డేట్ లాక్ చేసినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 2024లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. వినాయక చవితి కానుగా విడుదల చేస్తామని ప్రకటించారు. అయితే, తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా ఆ డేట్ కు విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఓజిసినిమా సెప్టెంబర్ 27న విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో 'గేమ్ ఛేంజర్' విడుదల వాయిదా పడే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దసరా కానుకగా ఈ సినిమాను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ పై వారి నుంచి ఓ ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

ప్రజాప్రశ్న


# ఫూట్ పాత్ ఆక్రమణలపై చర్యలేవి.?

- ఫూట్ పాత్ లు ఆక్రమణకు గురవుచున్న సోయిలేని జీఎచ్ఎంసీ
- దాదాపు 500 కి.మీ పైనే ఫూట్ పాత్ లు ఉండగా 1 కి.మీ దూరం కూడా చక్కగా నడవ లేని దుస్థితి
- రద్దీ ప్రాంతాలలో ఫూట్ పాత్ లన్ని చిరు వ్యాపారులకే పరిమితం
- కొత్త ఫూట్ పాత్ నిర్మాణాలపై దృష్టి పెట్టని బల్దియా
- ఫూట్ పాత్ లపై అక్రమ నిర్మాణాలకు నెల వారి రెంట్ వసూలు చేస్తున్న బల్దియా సిబ్బంది
- ఫుట్ పాత్ వెడల్పు పెంపుతో చిన్నగా అయిన రోడ్లు, పెరిగిన ట్రాఫిక్ కష్టాలు
- ఫూట్ పాత్ అక్రమణలపై ప్రభుత్వం దృష్టి సారించాలి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పాధచారుల సౌకర్యార్థం రోడ్లకు సమాంతరంగా నిర్మించిన ఫూట్ పాత్ లను దర్జాగా ఆక్రమణ చేసి సొంత దందాలను చేసుకోవడం పాదాచారులకు, వాహనాదారులకు పెద్ద సమస్యగా మారింది. ప్రతి నిత్యం నగరంలో వేలాది మంది రాకపోకలు సాగించే ఆయా మార్గాలలో ఫూట్ పాత్ లు ఆక్రమణకు గురికావడంతో పాదచారులు రోడ్డుపైన నడుచుకుంటు వెళ్లాల్సి వస్తోంది దానితో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోవడం సహజంగా మారింది. జిహెచ్ఎంసి పరిధిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులు కూడా చేతులెత్తేయడం గమనార్హం. ఫూట్ పాత్ పై అక్రమ నిర్మాణాలను తొలగించడంలో జిహెచ్ఎంసి అధికారులు గోరంగా విఫలమైన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఆఘమేఘాలపై కొన్ని అక్రమణలను తొలగించినప్పటికి ప్రస్తుతం పర్యవేక్షణలో పూర్తి నిర్లక్ష్యం మూలంగా పరిస్థితి దారుణంగా మారింది. నగరంలో 95 శాతం వరకు ఫూట్ పాత్ లు ఆక్రమణకు గురయ్యాయని దీంతో పాదాచారులు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితులు దాపురించడంతో అక్కడక్కడ రోడ్డు ప్రమాదాలకు ఎక్కువై పాదాచారులకు రక్షణ లేకుండా పోయింది. గతంలో ఫూట్ పాత్ అక్రమణలపై రాష్ట్ర హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు కాగా దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఫూట్ పాత్ ల ఆక్రమణ, చేపట్టిన నిర్మాణాల సంబందించిన వివరాలపై అప్పటి ప్రభుత్వం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా మొక్కుబడిగా చర్యలు చేపట్టి సమస్యను అటకెక్కించారు.

## అన్ని ఫూట్ పాత్ లపైనే..

ఆన్నపూర్ణ క్యాంటిన్లు, టాయిలెట్స్, చిరు వ్యాపారాలకు ఫూట్ పాత్ లు అడ్డాగా మారాయి. అలాగే నగరంలో అత్యదిక బస్ స్టాపులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ పార్మర్లు, విద్యుత్ కేబుళ్ళు ఫూట్ పాత్ లపైనే ఉండడంతో పాధాచారులకు రక్షణ లేకుండా పోయింది. దీనికి తోడు డ్రైనేజీలల్లో పేరుకు పోయిన మట్టి ఇతరాత్ర వ్యర్థాలను కూడా ఫూట్ పాత్ లపై వేయడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. నగరంలో చాలా ప్రాంతాలలో ఫూట్ పాత్ లపై దర్గాలు, దేవాలయాలను నిర్మించడంతో జనాలు తీవ్ర అసౌకర్యాలకు గురవుచున్నారు. నగరంలో దాదాపు 500 కిలోమీటర్లకు పైగా ఫూట్ పాత్ లు ఉన్నను ఒక్క కిలోమీటరు దూరం కూడా ఫూట్ పాత్ లపై సరిగా నడవ లేని స్థితి దాపురించింది. నగరంలోని కొన్ని ప్రాంతాలలో ఫూట్ పాత్ ల ఉనికేలేదు. అత్యంత రద్దీగా ఉండే ఎస్.ఆర్ నగర్, అమీర్ పేట్ పంజాగుట్ట, జుబ్లీహిల్స్, రోడ్ నంబర్ 10, 12 కోఠి, నల్గొండ క్రాస్ రోడ్, దిల్ సుక్ నగర్, సికింద్రాబాద్,ఆబిడ్స్ తదితర ప్రాంతాలలో ఫూట్ పాత్ లు చిరు వ్యాపారులకే పరిమితమైన్నాయి. ప్రజల సౌకర్యార్థం మరిన్న ఫూట్ పాత్ ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా జిహెచ్ఎంసి కి పట్టింపే లేదు. ఇక ప్రతి సారి రోడ్లు వేస్తుండడంతో ఫూట్ పాత్ ల హైట్ తగ్గుతుండడంతో వాటి హైట్ కూడా పెంచాల్సి ఉండగా ఈ విషయం పై సరిగా స్పందించక పోవడంతో ఫూట్ పాత్ లు కొన్నిచోట్ల రోడ్డులోనే కలిసి పోతున్నాయి. మరో విచిత్రం ఏమనగా ఫూట్ పాత్ లపై ఆక్రమణలను తోలగించాల్సిన జిహెచ్ఎంసి నే ఫూట్ పాత్ లపై ఆక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి వద్ద నుండి నెలవారి రెంట్ వసులు చేయడం గమనార్హం. కోట్లు ఖర్చు చేసి ఆధునిక ఫుట్ పాత్ ల పేరుతో నిర్మిస్తున్న ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. ఏదిఏమైనా ఫూట్ పాత్ ల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఆక్రమణలను తొలగించి ఫుట్ పాత్ లను పాదాచారులకు సౌకర్యవంతంగా మార్చేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అనుమతుల జారీలో పూర్తిగా గోల్ మాల్

- అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మల్కాజిగిరి సర్కిల్ - లక్షలలో చేతులు మారుతున్న అవినీతి సొమ్ము, ప్రభుత్వ ఆదాయానికి గండి
- రివోక్ చేసిన వాటికి మళ్ళీ అనుమతులు ఇచ్చిన వైనం - విజిలెన్స్ అధికారులకు స్థానికుల ఫిర్యాదు.?



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ విభాగం అనగానే అవినీతి ఆరోపణలే ఎక్కువగా వినిపిస్తాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో పాతుకుపోయిన కొంత మంది సిబ్బంది కారణంగా కొత్త వాళ్లకి అవకాశం లేకుండా చేయడం, ఉన్న వాళ్ళని ఇబ్బంది పెట్టడం కొందరు అధికారులకు మామూలుగా మారిపోయింది. ఇక అనుమతులు గురించి చెప్పుకుంటే డబ్బులు ఇస్తే దేనికైనా సై అంటూ అనుమతిచ్చే విభాగంగా మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ విభాగం మారిందని అసెంబ్లీ వ్యాప్తంగా చర్చలు నడుస్తున్నాయి. సాధారణ వ్యక్తి ఇల్లు కట్టుకోవాలంటే బెంబేలెక్కుతున్న సందర్భంలో మల్కాజిగిరి సర్కిల్ మొదటి స్థానంలో ఉంది. ముడుపులు చెల్లిస్తే ముందు నుంచే కట్టి ఉన్న నిర్మాణానికి కూడా అనుమతులు ఇస్తారు, టీఎస్ బిపాస్ చట్టం ప్రకారం రోడ్లు విస్తరణ లేని స్థలాలకు కూడా అనుమతులు ఇస్తారు ఇక్కడ అధికారులు, రోడ్లు ఆక్రమించి నిర్మాణాలు చేసిన పట్టించుకోరు కేవలం ముడుపులకు మాత్రమే శ్రద్ధ చూపుతారు ఇదే మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం ప్రత్యేకత. ఉదాహరణకు ఓల్డ్ మల్కాజిగిరి లోని ఓ ఇంటి నిర్మాణం , వాటి వెనక ఉన్న అనుమతులు చూస్తే ఉన్నత అధికారులు కూడా అవాక్కవుతున్నారు. ఇదే మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో పని చేస్తున్న సెక్షన్ అధికారి నిర్వాకం. 26 జూలై 2022 కి ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం మల్కాజిగిరి సర్కిల్లో దరఖాస్తు చేసుకుంటాడు ( ఫైల్ నెంబర్195272/GHMC/15054/2022) సంబంధిత దరఖాస్తు 8 సెప్టెంబర్ 2022 రోజు సరైన రోడ్లు విస్తీర్ణం లేదని రిజెక్ట్ చేయబడింది, మరల అదే వ్యక్తి అదే ఇంటి నెంబర్ తో 17 మే 2023 నాడు, 23 మే 2023 నాడు రెండుసార్లు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంటాడు. 17 మే నాడు దరఖాస్తు చేసుకున్నది 07 జూన్ 2023 నాటికి సంబంధిత స్థలంలో ఇదివరకే రెండు ఫ్లోర్లు నిర్మాణం చేసుకొని మూడో ఫ్లోర్ కోసం కాలమ్స్ వేశారు కాబట్టి ఈ దరఖాస్తు తిరస్కరించబడింది( ఫైల్ నెంబర్ 293349/GHMC/9472/2023) . కానీ మరల అదే ఇంటి నెంబర్తో 23 మే 2023 నాడు (ఫైల్ నెంబర్ 294922/GHMC/9769/2023) చేసుకున్న మరో దరఖాస్తుకు మాత్రం అధికారులు స్టిల్ 2 అనుమతులు ఇచ్చేసారు. 12 ఫీట్లు రోడ్లు విస్తరణ లేనిచోట్ల మూడంతస్తుల అనుమతులు ఇవ్వడం అది కూడా రెండుసార్లు తిరస్కరించి మూడోసారి అనుమతులు ఇవ్వడం అనేది కేవలం మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులతో మాత్రమే సాధ్యం అనేది మరొకసారి స్పష్టంగా కనిపిస్తోంది. సంబంధిత స్థలంలో స్టిల్ ౦2 అనుమతులు పొందిన సదరు వ్యక్తి అక్రమంగా మరొక అదనపు అంతస్తు నిర్మించినా అధికారులు మాత్రం పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగినట్లు వ్యవహరిస్తున్నారు. ఇదేందయ్యా అని ప్రశ్నిస్తే మా దగ్గర సిబ్బంది లేరు అని సలహాలు చెబుతూ దర్జాగా లక్షల్లో లంచాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఇప్పటికే సంబంధిత అధికారిపై ఏసీబీ విజిలెన్స్ అధికారులు ఆరాతిస్తున్నారని సమాచారం. కానీ ఇంతటి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు ఇంకా కూడా చాలా ఏళ్లుగా టౌన్ ప్లానింగ్ విభాగంలోనే పనిచేస్తుండటం గమనార్హం. సంబంధిత అధికారి టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రైవేట్ వ్యక్తి ని నియమించుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు కూడా జోరుగా ఉన్నాయి. ప్రభుత్వం మారిన తర్వాత అయినా ఏసీబీ అధికారులు, జిహెచ్ఎంసి విజిలెన్స్ , రాష్ట్ర విజిలెన్స్ శాఖ ఇలాంటి అవినీతి పట్ల ఎలా స్పందిస్తుందో లేక గతంలో నిమ్మకి నీరెత్తినట్లు ఉంటారో వేచి చూడాలి.



## అక్రమ నిర్మాణలను ప్రోత్సహించిన

# అధికారులకు మెమోలు

- బేగంపేట సర్కిల్ అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ సీరియస్
- అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేతలు చేయండి


ప్రజాప్రశ్న

ప్రభుత్వం మారిన

అధికారుల అవినీతి మారదు

**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** బేగంపేట సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రజా ప్రశ్న దినపత్రికలో వస్తున్న కథనాలను చూసి జోనల్ కమిషనర్ రవి కిరణ్ స్పందించారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న సెక్షన్ ఆఫీసర్, ఏసీపీ క్రిస్టఫర్ కు మెమోలు జారీ చేశారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకొని కూచివేతలు చేయాలని అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితిలో ప్రోత్సహించేది లేదని జోనల్ కమిషనర్ రవి కిరణ్ అధికారులకు సీరియస్ గా ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కానీ సిబ్బంది కానీ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయిన చుంచు మనోజ్ కుమార్ యాదవ్





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణలోని కీసర మండలం, బోగారం విలేజ్ కి చెందిన చుంచు మనోజ్ కుమార్ యాదవ్ సెలెక్ట్ అయినారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ కోచుల సహకారంతో బాగా శ్రమించడం జరిగిందని అందుకోసమే తెలంగాణ నుండి సెలెక్ట్ కావడం ఆనందంగా ఉందన్నారు.

# నేడు ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణం

- స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ కార్యక్రమం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు. కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాది నవంబర్ లో ఎన్నికలు జరిగి, డిసెంబర్ లో ఫలితాలు వెలువడ్డాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం దక్కించుకోలేకపోయింది. కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేశారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. కొద్ది రోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడ్డారు. దీంతో ఆయన తుంటి ఎముక విరిగింది. వెంటనే ఆస్పత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స చేశారు. కొద్దిరోజులు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ తరువాత డిశ్చార్జ్ అయ్యారు. నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారనే దానిపై ఆయన కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రమాణస్వీకారానికి నేటి మధ్యాహ్నం ముహూర్తం ఖరారు చేశారు.

# నగర సిపి సంచలన నిర్ణయం

- పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తాన్ని మార్చేస్తూ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం 85 మంది సిబ్బందిని హైదరాబాద్ సీపీ బదిలీ చేశారు. భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వ్యవహారంతో పాటు కీలకమైన విషయాలు బయటకు పొక్కడంపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మొదలు.. హోంగార్డ్ వరకు సిబ్బందిని బదిలీ చేశారు. 85 మంది సిబ్బందిని ఒకేసారి బదిలీ చేయడం ఇదే మొదటిసారి. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ నుంచి కొత్తగా సిబ్బందిని పంజాగుట్టకు నియామకం జరిగింది. కీలకమైన విషయాలు బయటకి పొక్కడంపై ఆగ్రహంగా ఉన్న ప్రభుత్వం.. ప్రజా భవన్‌లోని ప్రభుత్వ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారని ఆరోపణలపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. మాజీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తంపై బదిలీ వేటు పడింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు కొత్త సిబ్బందిని సీపీ కేటాయించారు. నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి పంజాగుట్ట పీఎస్‌కు కొత్త సిబ్బంది నియమించారు. ఒకే పోలీస్‌స్టేషన్ నుంచి 85 మంది సిబ్బందిని బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఇప్పటికే 82 మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చారు.



# 2న ఇంద్రవెల్లికి సిఎం రేవంత్ రాక

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్):** ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లిలో పర్యటించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో ఇంద్రవెల్లిలో సభ ఏర్పాట్లను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం సభకు త్వరగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండొద్దన్నారు. కాగా, ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని రేవంత్ రెడ్డిప్రారంభించనున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించిన ఆయన సీఎం అయిన తర్వాత కూడా తొలి సభను అక్కడే నిర్వహించబోతున్నారు. ఇంద్రవెల్లి అమరుల స్మారక స్మృతి వనానికి శంఖుస్థాపన చేయనున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తొలి సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588